## పశ్చాత్తాప ప్రార్థన

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము,
అపవిత్రమును అగు
మా ప్రతి మాటకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకు
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకు,
సమస్త కపటవర్తనమునకు,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకు,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చిన
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసిన
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపమలన్నిటికిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలమగుచున్న
మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/ RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :10 సంచిక: 04 హైదరాబాద్ 2010 ఆగష్టు పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ.100/-**



# అవతారుని నామం అందరి నోట గానం

## తుమ్మలపల్లి కళాక్షేత్రంలో

సెప్టెంబరు 26 సా॥ 4 నుండి 8.30 దాకా

చెన్నై నగరంలో వుంటున్న బాబా ప్రేమికులు శ్రీ శ్రీనిబాబు ఇటీవల రూపొందించిన 40 చరణాల మెహెర్‌బాబా జీవిత చరిత్ర రూపక చిత్ర సి.డి.లను సెప్టెబర్ 26న విజయవాడలో విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడలోని స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రత్యేక సహవాస్ కార్యక్రమం సా॥ 4 నుండి 8.30 వరకూ ఏర్పాటు చేసినట్లు శ్రీనిబాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ దేవరావు (బెంగళూరు), శ్రీ బి.రామకృష్ణయ్య, శ్రీ ప్రసాద రాజు, శ్రీ జనార్ధన్‌రావ్, ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు.

మెహెర్‌బాబా జీవిత చరిత్రను 40 చరణాలలో సంక్షిప్తంగా ఈ చిత్రంలో వివరించినట్లు, ఒక్కొక్క చరణంలో తెలుగునాట గల 40 మెహెర్‌బాబా సెంటర్‌లను ఆకర్షణీయంగా, చిత్రీకరించినట్లు ఆయన తెలిపారు.

సెప్టెంబరు 26న సా॥ 4 నుండి 7 వరకూ బాబావారి భజన సంకీర్తనల ఆలాపన, బాబా సందేశాలపై పలువురి ప్రసంగాలు, 7 గంటలకు ప్రార్ధనలు, అనంతరం **అవతారుని నామం - అందరినోట గానం** చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశామని శ్రీనిబాబు తెలిపారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో హాజరు కావల్సిందిగా శ్రీని బాబు విజ్ఞప్తి చేశారు. ❀

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040-27964050, 9441218841,** శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- **94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.

# రాజాం సెంటర్ సహవాస్

శ్రీకాకుళం జిల్లా రాజాం సెంటర్ వార్షికోత్సవం సందర్భంగా సెప్టెంబరు 19న ఉదయం 7 గంటల నుండి 2 గంటల దాకా ప్రత్యేక ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు, అధ్యక్షులు శ్రీ పి.వి.ఆర్. మూర్తి (94408 87731) ఒక ప్రకటనలో తెలిపారు.





## బాబా సందేశం

None will repent for having loved me!
None will repent for having served me!
Non will repent for having surrendered to me!!

భగవంతుడనైనన్ను ప్రేమించడం - ఆరాధించడం ద్వారా, నన్ను సేవిస్తూ-నాకు విధేయతతో సర్వార్పణ చేసినవారు, వారి జీవిత కాలంలో ఎన్నడూ - నేను ఇలా ఎందుకు చేశానానని పశ్చాత్తాపపడరు.!.! **-మెహెర్‌బాబా**

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## లోపలి పేజీలలో...


| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. కేశవ్ నారాయణ నిగం | 6-8 |
| 3. పంచపదులు | 9-10 |
| 4. అష్టోత్తరశత నామావళి | 11-15 |
| 5 ఆనందంగా జీవించడం ఎలా? | 16-19 |
| 6. లార్డ్ మెహెర్ | 20-25 |
| 7. శ్రీస్వామి సత్య ప్రకాశ్‌జీ మెహెరానంద్ | 26-29 |
| 8. న మే భక్తః ప్రణశ్యతి | 30 |
| 9. ఆ భగవంతుడిని నేనే | 31 |
| 10.మెహెరస్థాన్ | 32 |
| 11. మా మాటటు | 33-35 |
| 8. బాటసారులు | 36-37 |
| 9. జీవిత సభ్యులు | 38 |


### మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# జూబ్లీ సెంటర్‌లో సహవాస్

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్సు మెహెర్‌బాబా సెంటర్‌లో సెప్టెంబర్ 12న ఉ॥ 9.30 నుండి సాయంత్రం 7.30 దాకా భారీఎత్తున మెహెర్‌బాబా ప్రేమిక సహవాస్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కార్య నిర్వాహకులు శ్రీ నోరి మెహెర్‌చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ప్రేమికులు, శ్రీ ఎల్.బి.థాడే (అహ్మద్‌నగర్ సెంటర్), అలాగే, శ్రీ అన్నా ఖండాలే (మెహెరాబాద్) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు.

శ్రీ ఎల్.బి.థాడే మెహెర్‌బాబాను 1940వ దశకంలోనే దర్శించుకున్నారు. 1954లో అహ్మద్‌నగర్‌లోని వాడియా పార్కులో మెహెర్‌బాబా ఇచ్చిన బహిరంగ దర్శనంలో పాల్గొన్న విశేష జనవాహినిలో శ్రీ థాడే కూడా వున్నారు. ఆనాటి బహిరంగ ప్రజాదర్శన కార్యక్రమంలో మెహెర్‌బాబా ఇచ్చిన ప్రత్యేక సందేశాలు **'HOW TO LOVE GOD", AVATAAR's CALL,** శ్రీ థాడే స్వయంగా ఆలకించిన ధన్యులు. శ్రీ థాడే ఆనాటి వారి స్వీయానుభవాలను తన ప్రసంగంలో ఉటంకిస్తారని శ్రీ నోరి తెలిపారు.

నాగపూర్ సెంటర్ ప్రేమికులు శ్రీ మాణిక్ ఉబాలే, వారి కుమార్తె శ్రీమతి అహింస, శ్రీ ఎల్.బి.థాడే సోదర బృందం ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా పాల్గొని విశేష ప్రసంగం చేయనున్నారని శ్రీ నోరి మెహెర్‌చంద్ తెలిపారు.

గత కొన్నేళ్ళుగా ప్రతి నెలా 12వ తేదిన గోధూళి వేళ, జూబ్లీ సెంటర్‌లో శ్రీ నోరి ఆధ్వర్యంలో **'ధుని వెలిగించు'** కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. కాగా 2010 సెప్టెంబర్ 12న సహవాస్ కార్యక్రమానంతరం, ధుని ప్రజ్వలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ నోరి పేర్కొన్నారు.

హైదరాబాద్ సెంటర్ ప్రేమికులు, హైదరాబాద్ సమీపాన గల ఇతర బాబా సెంటర్ వారు ఈ సహవాస్, ధుని కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని అవతారుని ఆశీస్సులు అందుకుకోవాలని మెహెర్‌చంద్ విజ్ఞప్తి చేశారు.

# ముటుకూరు సెంటర్

గుంటూరు జిల్లా దుర్గి మండలంలో గల ముటుకూరు గ్రామంలో అత్యంత శోభాయమానంగా అవతార్ మెహెర్‌బాబా సెంటర్ భవన నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమౌతున్నట్లు అధ్యక్షులు, శ్రీ యాగంటి సుబ్బయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రారంభోత్సవ సందర్భంగా ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు.





సంపాదకీయం

# అందరి వాడు

**దేవుడనే వాడున్నాడా ? అని మనిషికి కలిగెను అనుమానం.**

ఇది ఓ కవీశ్వరుని ఉవాచ.

ఐతే, దేవుడున్నాడా ? ఆయన ఎలా వుంటాడు ?

ఎక్కడ వుంటాడు ? ఏం చేస్తుంటాడు ?

ఇదిగో..ఇలాంటి అనుమానాలు, ఆలోచనలు , అనాదిగా చాలామంది మనుష్యుల మనస్సుల్ని తొలిచేస్తూ, జవాబంటూ దొరకని ఓ శేష ప్రశ్నగానే మిగిలింది.

మానవరూపధారిగా వచ్చిన దేవ దేవుడు – అవతార్ మెహెర్‌బాబా ఈ విషయమై ఓ సందేశంలో ఇలా స్పష్టం చేశారు.

భగవంతుడు ప్రతి ఒక్కనిలో ఉన్నాడు.

అన్నింటా వున్నాడు. ఆయన సర్వజ్ఞుడు.

భగవంతుడిని ఫలానా అని సిద్ధాంతీకరించ లేరు. చర్చించ లేరు.

దీని గురించి వాదోపవాదాలు అనవసరం.

వివరణలతో, సహేతుకంగా రుజువుపరచడానికి అలవికాని వాడు – భగవంతుడు.

కాబట్టి భగవంతుడిని దరి చేరాలనుకునేవారు,

మనసారా దేవుడిని ఆరాధించండి. ఆయన్ని సంపూర్ణ విధేయతతో ప్రేమించండి.

**నేను, నాది** అనే భావం వదిలిపెడితే, ప్రతిఒక్కనిలో దేవుడున్నాడని,

అవగతమౌతుందని మెహెర్‌బాబా తన సందేశంలో పేర్కొన్నారు. బాబా వారి మాటలు ఇలా వున్నాయి. పరిశీలించండి.

God is everywhere and does everything
God is within us and knows everything
God is without us and sees everything
God is beyond us and is everything
God cannot be theorised
God cannot be discussed,
God cannot be argued about,
God cannot be explained,
God cannot be understood,
God can only be lived by losing ourselves in Him through Love.

**భగవంతుడు అందరి వాడు.** ❊

# కేశవ్ నారాయణ్ నిగం

**(My Life story with Meher Baba)**


Keshava Narayan Nigam (1909-1987)

**డా॥ శ్రీమతి మెహెర్‌జ్యోతి కులశ్రేష్ఠ**
లక్నో (09415080217).
**స్వేచ్ఛానువాదం- మల్లాది కృష్ణానంద్.**

**"బాబూ" నా గురువు**

కేశవ్ నారాయణ్ నిగం గారి కుమార్తె శ్రీమతి మెహెర్ జ్యోతి కులశ్రేష్ఠ. ఆమె తన తండ్రిని **"బాబూ"** అని పిలిచేవాళ్ళమంటారు. అలాంటి తండ్రి తమకు లభించడం అవతారుడు కల్పించిన అదృష్టం అని ఆమె అన్నారు. ప్రియతమ మెహెర్‌బాబా పట్ల తమ విధేయతలాగా, తమ **"బాబూ"**ఎదుట విధేయులుగా వున్నామని ఆమె అన్నారు. ఆయన దయార్ద్రహృదయం, సున్నిత మనస్తత్వం, సత్యనిష్ఠ, క్షమాగుణం, మాకు ఆదర్శమని శ్రీమతి జ్యోతి అన్నారు. ఒక స్నేహితునితో చెప్పుకున్నట్లు మా అన్ని విషయాలు ఆయన వివరంగా చెప్పుకునేవాళ్ళం.

మా బాబూకూడా తన సర్వస్వం బాబాకు అప్పగించి, చాలా నిరాడంబర జీవితం గడిపేవారు. అది 1969 సెప్టెంబరు నెల బాబా ఏకాంతవాసంలో వున్నారు. బాబాతో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశంలేదు.

నేను లక్నో విశ్వ విద్యాలయంలో పి.హెచ్‌డి. జూనియర్ ఫెల్లోషిప్ చేస్తున్నాను. సెప్టెంబర్ 14 నాటికి నా 3 సంవత్సరాల పిహెచ్‌డి పూర్తవుతుంది. నా చెల్లెలు మెహెర్‌మణి, ఎం.ఎస్.సి. నా దగ్గరుండి చదువుకుంటోంది. మా యిద్దరి ఖర్చులు నా స్కాలర్ షిప్‌తో గుట్టుగా గడుపుతున్నాం. మా యిద్దరి చదువులు అసంపూర్తిగానే వున్నాయి. నా తండ్రికి **'మెహెర్ పుకార్'** హిందీ పత్రిక ఎడిటర్‌గా నెలకు జీతం 150/- వస్తుంది. కాబట్టి ఆయన మా ఫీజులు కట్టేపరిస్థితి లేదు. ఉద్యోగాన్వేషనలోనూ విఫలమయ్యాను. దాంతో, నేను మా ఇంటికి హమీర్‌పూర్‌కు - తిరిగి వచ్చేస్తున్నానని టెలిగ్రాం పంపాను.

నేను ఇంటికి చేరగానే, మా ఖర్చుల కోసం బాబు నా చేతికి రు.1500/- ఇచ్చారు.





ఆయన ఎక్కడో చేబదులు తీసుకొచ్చి వుంటాడని, నాకు ససేమిరా ఆ డబ్బు వద్దని వారించాను. నేను మరింత భారం కాకూడని నా భావన. నా తండ్రికి నా మనస్సు అర్థమయింది.

నీ టెలిగ్రాం అందగానే నాకు కాళ్ళూ- చేతులూ ఆడలేదు నీకు డబ్బులు ఎలా సర్దాలా అనే ఆలోచనలోనే వున్నానని, నాతో బాబూ అన్నారు. ఇంతలోనే 'Don't worry - Be happy' బాబా సందేశం గుర్తుకొచ్చింది. అంతా ఆయన 'ఇచ్ఛ'కే వదిలి పెట్టాను ఇలా వుండగా, నా స్నేహితుడు పుకార్ వచ్చి, ఇదిగో ఈ రు.1500/- నా చేతికి ఇచ్చాడు. ఇటీవల- ఈ డబ్బు నాకందివ్వమని పుకార్‌జీకి (జనవరి 1969) బాబా ఇచ్చారు. ఆయన మర్చిపోయి, ఈ రోజు యధాలాపంగా తెచ్చి నాకిచ్చాడు. అలా అంటూ - బాబూ - బాబావారిచ్చిన ఆ 1500/- నా చేతికిచ్చారు.

బాబా దయగల తండ్రి. సంతోషంగా ఆ డబ్బులు తీసుకున్నానని మెహెర్‌జ్యోతి వివరించారు.

***

నా తండ్రికి 'పార్కిన్‌సన్' వ్యాధి వుండేది. ఆయన చేతులు వణుకుతుండేవి. 1968 అక్టోబర్‌లో ఒకసారి బాబావారి పిలుపుపై మెహెరాజాద్‌కు వెళ్ళారు. పార్కిన్‌సన్ వ్యాధి నయంకోసం మంచి మందులు వాడమని బాబా సలహాఇచ్చారు. ఎన్ని రకాల మందులు వాడినా ఫలితం శూన్యంగా వుండింది. బాబా ఇచ్చిన సలహా- బాబూకి ఎలా పని చేసిందో చూడండి... బాబా ప్రేమికులు డా॥ హెచ్.పి.భరూచాప్రతినెలా బాబూకి మందులు పంపుతుండేవారు అవి చాలా ఖరీదైనవి.

ఆ తర్వాత బాబా ప్రేమికుడు డా॥ బెర్ట్ (Dr. Bert) USA, బాబూని చూడ్డానికి హమీర్‌పూర్ వచ్చారు. ఆ తర్వాత ప్రతినెలా సరిపడా మందులు అక్కడ నుంచి పంపుతుండేవారు. మా లక్నోలో వుండే డా॥ దేవికానాగ్- ప్రముఖ న్యూరాలజిస్టు- మా తండ్రికి డా॥ బెర్ట్ పంపుతున్న మందులు వాడుతున్నారని తెల్సి ఆశ్చర్యపోయారు.ఆ మందు పేరు నాకింకా గుర్తుంది. దాని పేరు SINIMET. బాబూ శరీర త్యాగం చేసే దాకా డా॥ బెర్ట్ సరిపడనన్ని మందులు పంపారు. బాబూ తనకొచ్చిన ఈ వ్యాధిని 'బాబా ప్రసాదం'గా తీసుకున్నాననే వారు. **I am in great bliss internally. This suffering is nothing-** అనేవారాయన.

ఈ వ్యాధితో బాధపడుతూనే మెహెర్‌బాబా ఆదేశాల ప్రకారం **"భగవద్వచనం"** గాడ్ స్పీక్స్ గ్రంధాన్ని హిందీలో అనువదించారు. పార్కిన్‌సన్‌తో ఆయన జ్ఞాపక శక్తి దెబ్బతింది. చేయి వణుకుతుండేది. రాయడానికి పట్టు ఉండేది కాదు. ఆయన

చెబుతుంటే ఎవరి సహాయమైనా అవసరమయ్యేది. బాబూ మాట కూడా తడబడేది. మాట స్పష్టత వుండేది కాదు. ఐతే బాబా విషయాలు చెబుతుంటే మాత్రం యివేమీ అడ్డువచ్చేవి కాదని, ఆ మాదరిగానే తమ తండ్రి బాబా ఆదేశాల ప్రకారం గాడ్ స్పీక్స్‌ను హిందీలో అనువదించారని ఆమె అన్నారు.

1954 ఫిబ్రవరి 9స అర్ధరాత్రి– తెల్లవారితో 10వ తేదీ అనగా మెహెర్‌బాబా హమీర్‌పూర్‌లోని మహేవా గ్రామంలో – ఈ యుగావతారునిగా **'అవతార్ మెహెర్‌బాబాగా" ప్రకటించారు.** ఈ ప్రాంతంలో నేడు **'మెహెరస్థాన'** నిర్మించారు. నేటికీ ప్రతి ఏడాది ఫిబ్రవరి 9న బాబా నామజపంతో బాబా ప్రేమికులు జాగరణ వుంటారిక్కడ.

శ్రీ కేశవ్‌నారాయణ్ నిగం 1987 ఫిబ్రవరి 8న బాబా నామస్మరణలో తుదిశ్వాస విడిచారు. బాబా ప్రేమికులు వారి కుటుంబ సభ్యులందరూ శ్రీ కేశవ్‌జీ పార్థివశరీరాన్ని ఫిబ్రవరి 9న మెహెరస్థానాలో – బాబా సమక్షంలో వుంచి, ఆ రాత్రికి జాగరణ చేశారు అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

శ్రీ కేశవ్‌జీ జీవించినంతకాలం మెహెరాస్థానాలో ఫిబ్రవరి 9న రాత్రి పూట బాబా నామస్మరణలో జాగరణ చేశారు.

తుదిశ్వాస విడిచాక కూడా ఫిబ్రవరి 9న రాత్రి బాబా సమక్షంలో గడపగలడం– యాదృచ్ఛికమా? ***సశేషం, మర్ని విశేషాలు వచ్చే సంచికలో.. ...***

## నరసరావుపేట సెంటర్‌లో

నరసరావుపేట సెంటర్‌లో అవతార్ మెహెర్‌బాబా విగ్రహావిష్కరణ 15 వ వార్షికోత్సవం 10.8.2010 ఉదయం 6.30 నుండి రాత్రి 8.30 వరకూ నిర్వహిస్తున్నట్లు ఆహ్వానం పంపారు. శ్రీ యం. మల్లిఖార్జునరావు, హైదరాబాద్, ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నట్లు శ్రీ వంకాయల అత్యుతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అనంతపురం సెంటర్

అనంతపురం సెంటర్ ద్వితీయ వార్షికోత్సవం రెండ్రోజులపాటు అక్టోబరు 23, 24 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్– 9590538799 సంప్రదించగలరు.





# మెహెర్ పంచ పదులు

**– సామలరాజమల్లయ్య, సిరిసిల్ల**

1. ప్రాణదాతవు నీవె, మా ప్రాణమీవె
సృష్టి కర్తవు నీవె, ఈ సృష్టి నీవె
ఉన్నదొక్కడవీవె, సర్వోన్నతుడవు
మధుర మంజుల మోహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబా! చిద్విలాస!

2. తల్లిదండ్రివి నీవె, మా దేవమీవె
జ్ఞాన దాతవు నీవె, మా జ్ఞానమీవె
ప్రేమికుడనీవె, మాదివ్య ప్రియతముడవు
మధుర మంజుల మోహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబా! చిద్విలాస!

3. పరుడనీవె, పరాత్పర బ్రహ్మ వీవె
సగుణ సాకారుడవు నీవె, నిరుణుడవు
నిత్యుడవు నీవె ఏకైక సత్యమీవె
మధుర మంజుల మోహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబా! చిద్విలాస!

4. దైవ మానవుడవు నీవె, దైవమీవె
ప్రేమ బీజముల్ నాటు మా ప్రియతముడవు
మేది నవతారమెత్తిన మేహెరుడవు
మధుర మంజుల మోహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబా! చిద్విలాస!

5. ఆది మధ్యాంతరహితుడవయ్య! నీవె
ప్రత్యగాత్మగా వెలిగెడు ప్రభుడవీవె
హృదయమందున వసియించు ఈశ్వరుడవు
మధుర మంజుల మోహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబా! చిద్విలాస!

6. మానవులను మేల్కొల్పగ మౌనమూని
ధాత్రిపైన వెలసిన వైతాళికుడవు
మాయ నిదురను తొలగించు మాధవుడవు
మధుర మంజుల మోహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబా! చిద్విలాస!

7. అందరందున నుండు జీవాత్మవీవె,
ప్రేమ మూర్తీభవించిన పెన్నిధీవె,
పూజనీయుడనీవె ఈ పుడమి మాకు
మధుర మంజుల మోహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబా! చిద్విలాస!

8. విశ్వసించితి నిను దివ్య ప్రియతమునిగ
పట్టుకొంటిని నీపాద పద్మములను
దరిని జేర్చుకో నన్ను నీ దయను జూపి
మధుర మంజుల మోహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబా! చిద్విలాస!

9. స్మరణ జేయుచు నుంటి నిన్ మరువకుండ
అహరహమ్మును నిన్ను నే మెహెరుబాబ!
స్మరణజేయగనిమ్ము నా మరణమందు
మధుర మంజుల మోహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబా! చిద్విలాస!





# అష్టోత్తరశత నామావళి

**అనువాదము, కూర్పు- నిరాకారరావు వేల్పుల**



*మీరు నమ్ముతారో, లేదో కానీ, మెహెర్‌బాబా స్వయంగా ఈ నామావళిని నిత్యం పఠించమని తన ప్రేమికులను ఆదేశించారు. ఈ నామాలను మనసా, వాచా స్మరించమని మెహెర్‌బాబా పేర్కొన్నారు. ఇందుకోసం లార్డ్ మెహెర్ - న్యూ ఎడిషన్ - వాల్యూం-8 లోని పేజీ నెంబరు.* ***4381-4183*** *పరిశీలించండి. మీ స్పందన తెలుపగలరు.*

| | |
|---|---|
| 1 Worthy of Worship | పూజార్హుడవు |
| 2 All-Powerful | సర్వశక్తి మయుడవు |
| 3 All-Knowing | సర్వజ్ఞుడవు |
| 4 Lord of All | సర్వేశ్వరుడవు |
| 5 Without Beginning | ఆది లేనివాడవు |
| 6 Without End | అంతయులేని వాడవు |
| 7. Root of Creation | సృష్టకి మూల మీవు |
| 8 Endless Bliss | అనంతానంద స్వరూప |
| 9 Primal Cause | మూల కారణుడవు |
| 10 Exalted One | మహోన్నతుడవు |
| 11 Purest of the Pure | పరమ పావనుడవు |
| 12 Detached from All | సర్వసంగరహితుడవు |
| 13 In Touch with All | సర్వసంగ సహితడవు |
| 14 Unattainable | అసాధ్యుడవగు |
| 15 Attainer of All | సాధ్యము సర్వము నీకు |
| 16 Most Righteous | మహా ధర్మ స్వరూప |

| | |
|---|---|
| 17 Upholder of All | విశ్వమును భరించు |
| 18 Beyond Reason | మహోన్నత కారణుడవు |
| 19 Sovereign Reason | సర్వ సంపన్నుడవు |
| 20 Bountiful One | ఊహాతీతుడవు |
| 21 Ever-Prolific | నిత్య సమృద్ధుడవు |
| 22 Reaching Equally to All | సర్వులకు సన్నిహితుడవు |
| 23 Nourisher | సర్వపోషకుడవు |
| 24 Protector of the World | జగద్రక్షకుడవు |
| 25 Never-Changing | మార్పు లేనివాడవు |
| 26 Formless | నిరాకారుడ నీవు |
| 27 Most Steadfast among the Steadfast | స్థిరములందు సుస్థిరుడవు |
| 28 Lord Invisible | అవ్యక్త స్వరూపుడవు |
| 29 All-Pervading | సర్వ వ్యాపకుడవు |
| 30 All-in-All | సర్వమయుండవు |
| 31 Worthy of our Profound Thanks | మా కృతజ్ఞతల కర్హుడవు |
| 32 All-Embracing Goodness | అందరిని బ్రోచు సద్గుణ నిధివి |
| 33 All-Embracing Holy.Light | అందరిని బ్రోచు పావన జ్యోతివి |
| 34 Remover of Affliction | క్లేశ నివారణుడవు |
| 35 Beyond Affliction | క్లేశముల కతీతుడవు |
| 36 Immortal | శాశ్వతుడ నీవు |
| 37 Fulfiller of Holy Desires | పవిత్రాశలదీర్చువాడవు |
| 38 Creat or of Holy Attributes | పవిత్రగుణముల ప్రధాతవు |
| 39 Compassionate Judge | కరుణామయ న్యాయమూర్తి |
| 40 Merciful Giver | దయామయుడౌ దాతవు |
| 41 Bountiful Giver | సుపంపన్నువౌ దాతవు |
| 42 Unconquerable | అజేయుడ నీవు |
| 43 Freest of the Free | సర్వ స్వతంత్రుడవు |
| 44 Deliverer from Evil | దుష్ట గ్రహ విమోచనుడవు |
| 45 Never Deceiving | ఎన్నడు మోసగించని వాడవు |
| 46 Never Deceived | ఎన్నడు మోసపోని వాడవు |





| | |
|---|---|
| 47 One without a Second | అద్వితీయుడవు |
| 48 Lord of Desire | కోర్కెలపై ప్రభుడవు |
| 49 Decreer of Sovereign Desire | ఉన్నత కోర్కెల నిర్దేశకుడవు |
| 50 Soul Supreme | పరమాత్ముడవీవు |
| 51 Never.- Forgetting | ఎన్నడు మరువని వాడవు |
| 52 Just Accountant | న్యాయమౌ గణికుడవు |
| 53 Knowing All Things | సకల వేద్యుడవీవు |
| 54 Fearless | నిర్భయుడవీవు |
| 55 Devoid of Pain | బాధారహితుడవు |
| 56 Most Exalted One | సర్వోన్నతుడవీవు |
| 57 Ever the same | నిత్యమొకే రీతి నుండు వాడవు |
| 58 Invisible Creator of the Universe | అదృశ్య నిర్మాతవు |
| 59 Creator of the Profoundly Spiritual | పూర్ణ ఆత్మ నిర్మాతవు |
| 60 Hidden within the Spirit | ఆత్మలో గుప్తమైయుండు |
| 61 Transmuter of Fire into Air | అగ్నిని వాయువుగ మార్చుగల |
| 62 Transmuter of Fire into Dew | అగ్నిని మంచుగ చేయగల |
| 63 Transmuter of Air into fire | గాలిని అగ్నిగ చేయగల |
| 64 Transmuter of Air into Dew | గాలిని మంచుగ మార్చగల |
| 65 Transmuter of Air into Earth | గాలిని మట్టిగ మార్చగల |
| 66 Supreme Transmuter of Air into Dust | గాలిని ధూళిగ చేయగల |
| 67 Supreme Transmuter of Fire into Divine Sparks | అగ్నిని దివ్యకణములగ మార్చు |
| 68 Spreading Air Everywhere | గాలినంతటిని వ్యాప్తిచేయు |
| 69 Creator of Life-Giving water | ప్రాణప్రదమౌ జలమును సృజించు |
| 70 Transmuter of Dust into Fire | ధూళిని అగ్నిగ మార్చు |
| 71 Transmuter of Dust into'Air | ధూళిని గాలిగ మార్చు |
| 72 Transmuter of Dust into Water | ధూళిని జలముగజేయు |
| 73 Master Craftsman | కళా ప్రపూర్ణుడవు |
| 74 Rewarder of Sincere Desires | మంచి కోర్కెల నొసంగు |

| | |
|---|---|
| 75 Creator of all Humanity and Its Actions | మానవాళిని కర్మలను సృజించు |
| 76 Creator of all Human and Animal Life | సకలమానవులనుజంతువులను సృజించు |
| 77 Creator of all Four Elements | నాలుగు ధావులను సృజించు |
| 78 Creator of all the Planets and all other Worlds | అన్ని గ్రహములను జగాలను సృజించు |
| 79 Never in Doubt | ఎన్నడు సంశయించని వాడవు |
| 80 Ageless | వయోపరిమితి లేని వాడవు |
| 81 Eternally Awake | శాశ్వతముగ మేల్కొనియుండు |
| 82 Ever-Alert | నిత్యము జాగరూకుడవు |
| 83 Ever-Protecting | నిత్య సంరక్షకుడవు |
| 84 Recorder of Man's Actions | మానవాళి కర్మలను వ్రాయు |
| 85 Victorious | దిగ్విజయుడ వీవు |
| 86 Lord of the Universe | విశ్వనాథుడవు |
| 87 Lord of Life and Wisdom | ప్రాణవివేకముల నాథుడవు |
| 88 Preserver of Creation | సృష్టి సంరక్షకుడవు |
| 89 Renewer of Creation | సృష్టిని పరిపుష్టిచేయు |
| 90 Embracing All Creation | సృష్టినంతటిని కౌగిట చేర్చు |
| 91 Giverof All Things | సర్వము నొసగు వాడవు |
| 92 Infinitely Patient | అపార సహన శీలుడవు |
| 93 Lord of existence | ఉన్నదంటికిని స్వామిది |
| 94 Forgiver of Sins | పాపమును క్షమియించు |
| 95 Divine Creator | దివ్యమౌ సృష్టికారక |
| 96 Rayed in Glory | ఘనతతో భాసిల్లు |
| 97 Haloed in Light | దివ్య తేజస్వరూపుడవు |
| 98 Lord of Justice | న్యాయాధీశుడవు |
| 99 Lord of Just Rewards | న్యాయ పురస్కారముల ప్రభుడవు |
| 100 Liberator | మోక్ష ప్రదాత వీవు |
| 101 Awakener of Eternal Spring | శాశ్వతత్వమును మేల్కొల్పు |





| | | |
|---|---|---|
| మత్స్య కూర్మ వరాహ స్వరూప | శ్రీ మెహెర్ బాబా | జైమెహెర్‌బాబా |
| నారసింహ వామనావతార | ” | ” |
| జొరాస్టరు స్వరూపుడవు | ” | ” |
| శ్రీరామ శ్రీకృష్ణావతార | ” | ” |
| గౌతమ బుద్ధావతార | ” | ” |
| ఏసు మహమ్మదు స్వరూప | ” | ” |
| సర్వోన్నత మౌనావతార | ” | ” |

శ్రీ మెహెర్ జై మెహెర్ జై జై మెహెర్

# మెహెరాబాద్‌లో కంటి ఆపరేషన్లు

మెహెరాబాద్‌లోని మెహెర్ హెల్త్ సెంటర్‌లో కంటి ఆపరేషన్లు నిర్వహించడానికి ఒక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైంది. ఇందుకు సుమారుగా 3.5 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

హెల్త్ సెంటర్‌కు వచ్చే పేద రోగులకు కంటి పరీక్షలు, దంత వైద్యం కొరకు కావలసిన ఏర్పాట్లు ఇప్పటికే చేపట్టడమైంది. ఇందుకు తెలుగు బాబా ప్రేమికులు శ్రీయుతులు కె.హెచ్.కె. ప్రసాద్, డా॥ టి. వెంకటస్వామి, ఎన్. మహేశ్వరరావు, వి.ఎస్.రావు, డా॥ వై. అప్పారావు, యు.వి.రమణమూర్తి తదితరులు ఇతోధికంగా సహకరించారు.

కాగా కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటులో కూడా తెలుగువారు ముందుండి తగిన ఆర్థిక సహాయం అందజేయవల్సిందిగా విజ్ఞప్తి. తద్వారా ఎందరికో శాశ్వత దృష్టిని ప్రసాదించిన వారౌతారని భావించవల్సింది.

కావున ఆర్థిక సహాయం చేయగోరువారు. ఆంధ్రా రెస్ట్‌హౌస్ ఆన్‌లైన్ అకౌంట్ నెంబర్లు– సెక్రటరీ, ఆంధ్రా మెహెర్‌బాబా సేవాశ్రం సొసైటీ, మెహెరాబాద్ పేరు మీద, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వి.ఆర్.డి.ఐ బ్రాంచ్, ఆరంగావ్, ఎస్.బి.అక్కౌంట్ నెం.31057241962, బ్యాంకు ఐ.ఎఫ్.ఎస్.నెం. ఎస్.బి.ఐ.ఎన్.0010712. పంపి శ్రీ వై.ఎస్.రావు, కార్యదర్శి, ఆంధ్రా రెస్ట్‌హౌస్, మెహెరాబాద్, అడ్రస్సుకు తెలియజేయవల్సింది. ఫోన్– 09011751910 లేదా 9848111671.

ఈ నగదు ముట్టిన తర్వాత అహ్మద్‌నగర్‌లోని బాబావారి ట్రస్టుకు అందజేసి, వారిచ్చిన రశీదును సంబంధితులకు పంపగలమని శ్రీ వై.యస్. రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆనందంగా జీవించడం ఎలా?

(శ్రీమతి దుర్గా కుమారి, హైదరాబాద్)

నిజమైన ఆనందం అంటే ఏమిటి? దానిని ఎలా అవగాహన చేసుకోవాలి. దాన్ని ఎలా పొందాలి ? జీవిత గమ్యం ఏమిటి ? మొదలగు అంశములను మెహెర్‌బాబా ఈ యుగములోని యువతకు కూడా అర్ధమయ్యే భాషలో, ఆచరణయోగ్యమగు రీతిలో "డిస్‌కోర్సెస్" గ్రంథంలో సవిస్తరంగా వివరించారు. తాను ఆచరిస్తూ, తన మండలి సభ్యులతో ఆచరింపజేసారు. తన ప్రేమికులను ఆ రకంగా జీవించాలని కోరారు.

ప్రతి మానవుడు కోరుకునేది ఆనందంగా జీవించడమే. కాని **"నిజమైన ఆనందం"** అంటే ఏమిటో అర్ధం చేసుకొనుటకు ప్రయత్నించరు. తనకు తోచినరీతిలోనే నడచుకొంటారు. కొందరికి పదవులు పొందడం అంటే యిష్టం. కొందరికి సిరి, సంపదలు కూడబెట్టడం అంటే యిష్టం. మరికొందరికి జ్ఞాన సముపార్జన, కళా పోషణ అంటే యిష్టం. వాటిని పొందే సాధనలోనే ఆనందం పొందాలని ఆశిస్తూ, అనేక కష్టాలకు గురి అవుతారు.

ఈ సంసారమనే మహా వృక్షానికి రెండు రకముల ఫలములు ఉన్నాయి. ఒకటి మధుర ఫలములు. రెండవది విషపు ఫలములు. ఒకటి సుఖాన్నిస్తే రెండవది దుఃఖాన్నిస్తుంది. ఈ కోరికలనేని సముద్రంలో అలల్లాగా ఒకదాని వెంట మరొకటి వస్తూనే ఉంటాయి. దీనికి అంతమేమింటంటే – ఏదైతే అలల్లో ఆలంబనగా ఉన్నదో దాన్ని దర్శించాలి. మరి అదేమిటి? ప్రతి అలలో ఉన్నది జలమే కదా! అలాగే ఈ సంసారంలో కూడ సుఖదుఃఖాలన్నవి అలలైతే దానిలో ఆలంబనగా ఉన్నది శాశ్వతమైన బ్రహ్మానందమే. మరి దానిని ఎలా అందుకోవాలంటే– దానికి సంధానకర్త సద్గురువు లేదా అవతారుడు. అతనిని ఆధారంగా చేసికొని, కోరికలను– వాటి వల్ల కలిగే సుఖ దుఃఖాలను అధిగమించవచ్చును.

జీవితములో కొన్నిసార్లు వైరాగ్యవాసనలు పొడ సూపినంత మాత్రమున కోరికలు సమసిపోవు.

**తాత్కాలిక వైరాగ్యము లేదా స్మశాన వైరాగ్యము**

జీవితంలో ఊహించని దుర్ఘటనలు, ఘోర ప్రమాదములు, మరణములు సంభవించినపుడు మానవునకు తాత్కాలికముగా మనస్సు చలించి, ప్రాపంచిక సుఖములందు విముఖత ఏర్పడును. దీనినే తాత్కాలిక వైరాగ్యము అందురు. కాల క్రమమున వైరాగ్య వాసనలు తొలిగిపోయి, కోరికలు ఉదయించుట ప్రారంభమగును.

దీనిని మెహెర్‌బాబా "గోపీచంద్' వృత్తాంతముతో విశదీకరించినారు. తన మండలి సభ్యుల ఆధ్వర్యములో **"మస్తులతో"** (ఆధ్యాత్మిక బాటలో పురోగతినొంది, బాహ్య స్మృతి కోల్పోయి, పైకి పిచ్చివారుగా కనపడేవారు) 1938లో ఈ నాటకమును ప్రదర్శింప జేసినారు.

**గోపీచంద్,** హిందూ దేశపు చక్రవర్తి. సత్యాన్వేషణలో సర్వము త్యజించి, రాజ్యమును వదలి, ధ్యానమునకై అడవుల కేగెను. ఈ నాటకమును తిలకించిన ఒక సాధారణ మానవుడు, ఈ సంపదలన్నియు అశాశ్వతములని భావించి, తాను కూడ సత్యాన్వేషణకు పూనుకొని, గోపీచంద్ అనుచరుల సూచనల మేరకు సన్యాసి వేషము ధరించి, భార్యాబిడ్డలను వదలి, అడవులకు వెళ్లి, ధ్యానములో నిమగ్నుడయ్యెను. కాని సమయము గడచిన కొలది అతనికి ఎండ వేడిమి దుర్భరమయ్యెను. ఆకలిదప్పులకు తాళలేక పోయెను. నిరాశా నిస్పృహలకు గురి అయ్యెను.

భర్త జాడ తెలియక, ఆతని భార్య కొరకు వెదకు కొనుచు చివరకు అడవిలో కృంగి, కృశించియున్న తన భర్తను జూచి, కోపావేశముతో నిందించెను ఆమె నిందారోపణలను భగవంతుడిచ్చిన వరముగా, సంతోషముతో స్వీకరించి, మారు మాట్లాడక ఆ సన్యాసి దుస్తులను త్యజించి, సాధారణ జీవితములో అడుగు పెట్టెను.

ఇది తాత్కాలిక వైరాగ్యము. ఆతని కోరికలు సమసిపోలేదు.

**తీవ్ర వైరాగ్యము**

విపరీతమగు పెను తుఫాన్లు, ఉప్పెనలు మొదలగు ఉపద్రవములు, పరువు నష్టము, ఆప్తుల ఆకస్మిక మరణములు మొదలగునవి సంభవించినపుడు తీవ్రమైన మనోవ్యధకు గురయి సమస్త విషయ వాంఛలను చాలా కాలముపాటు పరిత్యజించి, అన్నింటియందు విముఖతతో చాలాకాలము పాటు ప్రవర్తించెదరు. ఇట్టి వైరాగ్యం కూడా సరియగు అవగాహనతో పొందినది కాదు కావున నిజమగు వైరాగ్యము కానేరదు. ఏదో ఒకనాటికి పూర్వ జీవితములో ప్రవేశించునది.

**సంపూర్ణ వైరాగ్యము**

దుఃఖములకు కారణమైన కోరికల స్వభావమును అవగాహన చేసికొని, మాయతో పొత్తును వదలి, విషయ వాంఛలకు చలించనట్టి జ్ఞానమే సంపూర్ణ వైరాగ్యమునకు

ఆధారభూతమగును. కోరికల వలన కలిగే బాధలను తనకు తానుగా సృష్టించుకొనుడు.

**సుఖదఃఖాలను గూరించి బాబా యిచ్చిన వివరణ**

"శాశ్వత ఆనందానికి మూలం అందరిలోనున్న భగవంతుడే. నిరంతర దుఃఖానికి కారణం ప్రతి ఒక్కరిలోని స్వార్థమే. భగవంతుని అనంత ప్రేమ, కరుణలవల్లే మానవాళికి దుఃఖములు కల్గుచున్నవి.

దుఃఖములను అనుభవించుట ద్వారా మానవులకు రెండు విధముల కనువిప్పు కల్గుతుంది.

**1. అనంత ఆనందానికి మూలం తనలోనే ఉందని కనుగొంటాడు.**

**2. తాననుభవించిన దుఃఖం అంతా ఆధ్యాత్మిక ఉన్నతి కొరకేనని గ్రహిస్తాడు"**

**"Not all suffering is bad "** అన్నారు బాబా. బాధలన్నియు చెడ్డవికావు. మన శరీరములో ఏదైనా ఒక భాగము చెడిపోవునపుడు దానిని శస్త్రచికిత్సతో నిర్మూలించకపోతే, మిగిలిన మంచి భాగములు కూడ విష పదార్థములు జేరుటతో చెడిపోవును. అందుచే వైద్యుని కత్తి కోతకు గురికావలసినదే. తదుపరి స్వస్థతను పొందగలడు.

అదే విధముగా కోరికలు పరిత్యజించవలెనని తీవ్ర కాంక్ష ఉన్నప్పటికి, మనోవ్యధకు గురికావలసియున్నది. అంతవరకు కోరికలు కోరుటకు అలవాటుపడిన అహంకారపూరిత మనస్సు ఆతనిని సహకరించదు. అది నశింపవలయును. దానిచే బంధింపబడిన ఆత్మకు స్వేచ్ఛ లభించవలెను.

ఈ మానసిక వ్యధను భగవంతుని కానుకగా స్వీకరించగల్గి, అనుభవించిన వారి ఆత్మలకు స్వేచ్ఛ లభించగలదు.

**ఆత్మానందమును పొందుటకు బాబా సూచించిన మార్గములు**

సంతృప్తి చెందుట ప్రధమ కర్తవ్యము. దీనివలన స్వయంకృత దుఃఖములు దూరమగును. కోరికలు తగ్గించబడును. కొంతమంది భగవంతుడు ఇచ్చిన దానితో సంతృప్తినొంది, తమ జీవితములను భూలోక స్వర్గముగా మలచుకొనగలరు.

**"బీథోవెన్"** చరిత్ర ఒక ఉదాహరణ. అతడు పూర్తిగా చెవిటి వాడు. సంగీతం వినడం అంటే చాలా యిష్టం. అతడు అధైర్య పడలేదు. తానే స్వయముగా గీతములను ఆలాపించుకొనుచు, ఊహల్లోనే సాధన చేసికొంటూ ఆనందమును అనుభవించగలిగాడు. అదేవిధముగా భగవంతునిపై తదేకధ్యాసతో భగవంతుని తన నిత్య సహచరునిగా





చేసికొన్నవాడు ఈ భౌతిక ప్రపంచములోని కోరికల వలలో చిక్కుకొనడు. జీవితం పట్ల విముఖత ఏర్పడటం మాత్రం కాదు. అతనిలో స్వార్థపూరిత ఆలోచనలు క్రమక్రమముగా నశించును. అందరిలోనున్న భగవంతుని దర్శించ ప్రయత్నము చెయును. కాలక్రమమున స్వార్ధ రహిత ప్రేమ (Selfless-love ), స్వార్ధ రహిత సేవ (Selfless-service) అలవాటు చేసికొనగల్గును. ఈ రెండు లక్షణములు భగవంతుని సన్నిధిని చేర్చు రెండు ముఖ్య లక్షణములు. ఆతడు భగవంతుని ప్రేమించవలసిన రీతిలో ప్రేమించును.

"Unless we free ourselves form the bindings of the world and begin to love God as He ought to be loved , we can never , never know the Truth".

"మనము భౌతిక బంధముల నుండి విడుదల పొంది, భగవంతుని ప్రేమించవలసిన రీతిలో ప్రేమిస్తే గాని సత్యమును ఎన్నటికి కనుగొనలేము"

ఈ బంధముల నుండి విడివడాలంటే సద్గురు సహాయము అవసరము.

**సద్గురువుతో లేదా (అవతారునితో) సాంగత్యము**

సద్గురువు వెలగుచున్న ఒక దీపం వంటివాడు. ఒక దీపం మరొక దీపాన్ని వెలిగించునట్లు ఆతడు సాధకునిలో అంతర్గతంగా ఉన్న దైవత్వాన్ని మేల్కొల్పుతాడు. తన కృప వలన సాధకుడు ఏ స్థాయిలో నున్నప్పటికి, తానున్న ఉన్నత స్థాయికి తీసికొని పోగలడు. సాధకునిలో నున్న పరిమిత అహంకారమును "అనంత దివ్య అహముగా" రూపాంతరము చెందిస్తాడు. అనగా ద్వంద్వ ప్రపంచములో "నేను", "నాది" అను ధ్వంద్వ స్థితిని అధిగమింపజేసి, నేను భగవంతుడను" **I amGod –** అను సత్యానుభవమును పొందునట్లు చేస్తాడు.

ఇదియే జీవిత గమ్యము.

దీనిని పొందుటకు ప్రయత్నము చేయుటయే మన కర్తవ్యము.

---

# విజ్ఞప్తి

మెహెర్‌బాబా పత్రికకు వార్షిక చందా రూ. 100/- లేదా జీవిత సభ్యత్వం రూ. 1000/- చెల్లించండి. పత్రిక పురోభివృద్ధికి సహకరించండి. మా అడ్రస్సు ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ , సికింద్రాబాద్-500 087 ఫోన్: 99595-53218



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

మెహెరుడు ప్రియతముడు అందరికీ. యావత్తు ప్రపంచం ఆయన్ని ఆరాధించి తరిస్తుంది. తనేమో మానవాళి ఆధ్యాత్మికోన్నతి కోసం తపస్సు చేస్తాడు. సర్వప్రాణికోటి కోసం తపిస్తాడు. వాళ్ళ భాధలని తన బాధలుగా భరిస్తాడు. ఇది మరెవ్వరికైనా దుస్సాధ్యం. ఒక్క అవతారుడే సకల ప్రాణుల బరువుని తన భుజస్కంధాలపై మోయగల సమర్థుడు. ఇలా అవతారుడు ఆరాధిస్తున్నాడనీ, పూజిస్తున్నాడనీ అనుకోవచ్చు. సనాతన పురుషునికే సాధ్యమిది.

వూహలకు అందనిదీ జగధరాధన.

ఏప్రిల్ 25న తేదీన బాబావారు ప్రేమాశ్రమం పిల్లల్ని కొంచెం గట్టిగానే మందలించారు. మీకు ఎప్పుడో చెప్పాను. మీరు సరిగా వుండకపోతే ప్రేమాశ్రమం మూస్తేస్తాను. మిమ్మల్ని అందర్నీ తిరిగి మెహెరాశ్రమానికి పంపేస్తాను అన్నాను. మీ నడవడికలో మార్పు రాకపోతే అన్నంతపనీ చేస్తాను, జాగ్రత్త అని హెచ్చరించారు. బాబా మాటలు వింటూనే పిల్లలు బావురుమన్నారు. కరుణామయుడు కరిగాడు.

ఈసారికి క్షమించానన్నారు. ఇంకెప్పుడూ ఇలా చేయకండి అన్నారు.

ఇహ రుస్తుం విషయానికివస్తే, ఇంగ్లాండ్‌లో అతగాడికి చుక్కెదురైంది.ఎంత మందినో కలిశాడు. మెహెరాశ్రం గురించి చెప్పారు. కానీ తమ పిల్లల్ని పంపడానికి ఎవరూ ముందుకు రాలేదు. పోనీ అమెరికా వెడితే అక్కడేమయినా పిల్లలు దొరుకుతారేమోనన్న ఆలోచన వచ్చింది. వెంటనే అమెరికాకి ప్రయాణం కట్టాడు.

ఏప్రిల్ 16వ తేదీన షిప్ ఎక్కాలి.

ఆవేళ బాబా నుంచి టెలిగ్రామ్ వచ్చింది.

'దిగులుపడకు, పిల్లల్ని తీసుకు రాకు. వెనక్కిరా? అన్నది టెలిగ్రామ్ సందేశం.

సరే ఇంకేమి చేస్తాను.

బాబా ఆజ్ఞప్రకారం తిరుగు ముఖం పడతాను అని రుస్తుం అనుకొన్నాడు.



గమ్మత్తుగా అప్పుడే కొంతమంది బ్రిటీషువాళ్ళు రుస్తుంని వెతుక్కొంటూ వచ్చారు. మా పిల్లల్ని నీతో ఇండియా పంపుతాము' అన్నారు.

నిన్న మొన్న కలిసినప్పుడు, ససేమి సర్వకల్ల అన్న వాళ్ళ మనస్సు ఇప్పుడు మారింది.

కానీ, రుస్తుం ధర్మ సంకటంలో పడ్డాడు.

'వీళ్ళు పంపుతామంటున్నారు. బాగానే వుంది. మరి బాబా ఏమో పిల్లల్ని తీసుకురావద్దని అన్నారు కదా. నేనేం చేయాలి', అని కాసేపు తర్జనభర్జన పడ్డాడు.

ఏది ఏమయితే అయింది బాబా ఆదేశానుసారమే నడుచుకోవాలి. అనుకొని రుస్తుం ఆ మాటే వాళ్ళకి చెప్పాడు.

'నేను మీ పిల్లల్ని తీసుకు వెళ్ళలేను. ఏమనుకోకండి.

మెహెరాబాద్ వెళ్లాక బాబావారితో చెప్తాను. ఏ సంగతీ వుత్తరం వ్రాస్తాను, అన్నాడు. తన ఎడ్రెస్ ఇచ్చాడు. తిరుగు ప్రయాణం కట్టాడు.

అప్పుడు ఓ పెద్దమనిషి తారస పడ్డాడు.

ఆ వ్యక్తిని రుస్తుం ఎప్పుడూ కలవలేదు. ఎంతో పరిచయమున్న వ్యక్తిలా మాట్లాడాడు. 'నీకు తెలుసా? నువ్వు వచ్చిన పని ఎందుకు కాలేదో, అని అడిగాడు.

పాపం రుస్తుం ఏంచెప్తాడు. 'నాకు తెలీదు' అన్నాడు.

అయితే నేను చెప్తా విను అన్నాడా ఆగంతకుడు.

అతని మాటలు రుస్తుంని ఆశ్చర్యంతో ముంచెత్తాయి.

ఇంతకీ అతనేం చెప్పాడు? "నీ (రుస్తుం) ప్రభువు తూర్పు పశ్చిమ ఖండాలని కలపాలనుకొంటున్నాడు. ఈ రెండు ఖండాల మధ్య ఆధ్యాత్మిక కేబుల్ వేయాలన్నది ఆయన సంకల్పం. అందుకనే నిన్ను పంపాడు.

ఇంతవరకు తూర్పు దేశాలు అక్కడి సద్గురువుల ఆధీనంలో వున్నాయి.

మరి ఇక్కడ పశ్చిమదేశాల్లో ఋషులున్నారు.

పశ్చిమ దేశాల్లో సద్గురువులు లేరుట.

కేవలం నా ఆధ్యాత్మిక ఏజెంట్లున్నారని బాబా అనేవారు.

ఎవరి పనివారు నిర్ధారిత రీతిలో చేస్తున్నారు.

ఇప్పుడు నీ గురువు ప్రాక్‌పశ్చిమాలని అనుసంధించే మహత్తర కార్యక్రమాన్ని చేపట్టి నిన్ను పంపాడు. ఈ సంగతి నీకు తెలీదు. నువ్వు వైర్‌లెస్ కనక్షన్ తెచ్చావు.

నీవు కలిసిన వారిపైన కనక్షన్ ప్రభవం చూపింది" అన్నాడు.

ఈ ఆగంతకుడు ఎవరో కానీ నిజమే చెప్పాడు. ఎందుకంటే రుస్తుంని కలిసిన మెరెడిల్ స్టార్‌పై 'వైర్‌లెస్ కనక్షన్' ప్రభావం పడింది. ఎంతగా ప్రభావం పడిందీ అంటే అది మాటల్లో చెప్పలేము. బాబావారి విశ్వకార్యక్రమంలో స్టార్ ప్రముఖ భూమిక వహించాడు. స్టార్‌తో లింక్ నెలకొల్పడానికే బాబావారు రుస్తుంని ఇంగ్లాండ్ పంపారు.

రుస్తుంకి తెలియదీ సంగతి.

స్టార్ పూర్తిపేరు రోనాల్డ్ మెరెడిత్ స్టార్. ఇది అతని అసలు పేరు కాదు.

అమ్మనాన్న పెట్టిన పేరు హెర్బర్ట్ క్లోజ్. వృత్తిరీత్యా మనస్తత్వ శాస్త్రవేత్త. ప్రవృత్తి రీత్యా క్షుద్ర విద్యలో ప్రవేశం వుంది. 1890 డిసెంబరు 29వ తేదీన పుట్టిన స్టార్, ఎనభయి ఏళ్ళు జీవించాడు. 1971 డిసెంబరు 31వ తేదీన కన్నుమూశాడు.

మెహెర్‌బాబాని పశ్చిమ దేశీయులకి పరిచయం చేశాను నేను అని గర్వంగా చెప్పుకొనేవాడు. ఏమాటకామాట చెప్పాలి. ఈ మాటమాత్రం నిజం. ఇతని ఆహ్వానం మేరకే బాబా 1931లో ఇంగ్లాడ్ వెళ్ళటం జరిగింది. లండన్‌కి కొంచెం దూరంగా పచ్చని ప్రశాంత వాతావరణంలో నార్త్‌డేవోన్ షైర్ దగ్గర ఇతను కట్టుకొన్న ఆశ్రమంలోనే బాబావారు అనేకమంది పశ్చిమ సాధకులని కలిశారు.

వీరిలో చాలామంది బాబా వారికే తమ జీవితాలని అకింతం చేసి తరించారు.

గమ్మత్తు ఏమిటీ అంటే మెరెడిత్ స్టార్ మాత్రం బాబాని మధ్యలోనే వదిలేశాడు.

ఈయనేం దేముడు. మాటలు నేర్చిన ఫకీరు, అని ఎద్దేవాచేశాడు.

బాబాపై ఎంత అక్కుస్సు పెంచుకొన్నాడంటే, పోలీసు కంప్లయింట్ కూడా చేశాడు. బ్రిటీషు పోలీసు, స్కాట్లండ్ యార్డ్, కేసు కొట్టేసారు అనుకోండి.





అదివేరే సంగతి.

ఈవివరాలని వచ్చే ఆధ్యాయంలో తెలుసుకొందాము. అధ్యాయం పేరు 'టోకా" గోదావరి, ప్రవర నదుల సంగమ సాధనంలో టోకా వుంది.

టోకా. ఈవూరు అహమ్మద్‌నగర్‌కి 45 కిలో మీటర్ల దూరంలో ఔరంగాబాద్ దారిలో వుంది. 1928 మే 17వ తేదీన బాబా టోకాకి మొదటిసారి వెళ్ళారు.

ఆ వూరు నచ్చింది. మర్నాడు అక్కడో స్థలం కొన్నారు. మరి కొద్దిరోజులకి స్థిరపడ్డారు.

మన స్టార్ మహాశయుడు బాబాని దర్శించినది టోకాలోనే.

ఆవెళ్టి తేదీ జూన్ 30వ తేదీ.

స్టార్ మహాశయుని కథ ప్రక్కకు పెట్టి మనం వర్తమానానికి వస్తే రుస్తుం ఏప్రిల్ నెలాఖరుకి మెహెరాబాద్ వాపసు వచ్చాడు. కొంత మంది ఇంగ్లీషువాళ్ళు తమ పిల్లల్ని పంపటానికి సిద్ధంగా వున్నారని బాబాతో చెప్పాడు.

'వాళ్ళని రమ్మను' అన్నారాయన.

వెంటనే రుస్తుం ఆ పిల్లల ప్రయాణపు ఏర్పాట్లు చేశాడు.

బ్రిటీషు ప్రభుత్వం అనుమతిస్తే, వాళ్ళు ఓడ ఎక్కుతారు కానీ తెల్లదొరతనం అనుమతి నిరాకరించింది.

దీంతో రుస్తుం ప్లాన్‌పై తెరపడింది.

ఆ ప్రకారంగా తెల్లదొరల పిల్లలు మెహెరాశ్రమంలో చదివే అవకాశం కోల్పోయారు.

ఏప్రిల్ ద్వితీయార్థంలో బాబావారు మళ్ళీ ఏకాంతవాసం మొదలుపెట్టారు.

ఎవర్ని నన్ను చూడటానికి అనుమతించకండి. కొండపైకి పంపకండి అని మండలివారికి స్పష్టం చేశారు.

ఈసారి ఏకాంతవాసం గొయ్యిగదిలోనే ఎప్పటిలాగ.

ఒకరోజున ఏమయిందీ,

చెప్పాపెట్టకుండా చాలామంది వచ్చారు.

మెహెర్‌బాబా దర్శనం చేసుకోవాల్సిందే అన్నారు.

కొంతమంది బొంబాయి పార్శీలు అహమ్మద్‌నగర్‌కి వచ్చారుట.

ఇక్కడే దగ్గర్లో వో ఇరానీ ఋషి ఉన్నాడని విన్నారు.

చూడాలినిపించింది. వెంటనే బయలుదేరారు. మెహెరాబాద్‌కి వీళ్ళు వచ్చేసరికి ఎండ చుర్రుమనిపిస్తోంది. గంట పది కొట్టింది.

వీరందరూ బాబాపై గురుత్వభావంతో వచ్చారనుకోకండి. 'మన ఇరానీవాడే' అన్న భావంతో కొందరు వస్తే, "ఈ చోద్యం చూద్దామని" మరికొందరు వచ్చారు. బాబా దర్శనం చేసి తరిద్దామన్న ఆసక్తి వున్న జిజ్ఞాసువులు లేకపోలేదు.

వాళ్ళని వ్రేళ్ళపై లెక్కపెట్టవచ్చు.

ఈ పార్శీలు రావటానికి కాస్తంత ముందుగా వో జంట వచ్చారు. వాళ్ళు హిందువులు. మీకెవ్వరికీ బాబాదర్శనం దొరకదని మండలివారు స్పష్టం చేశారు. 'బాబా ఏకాంతంలో వున్నారు. ఎవర్నీ చూడరు. దర్శనం ఇవ్వటం లేదు" అని వివరించారు. ఈ మాట విన్న పార్శీలు కొందరు వెటకారపు నవ్వు నవ్వారు. ఈ మూగ బాబాని చూడకపోతే మాకేమిటి? అంటూ వెనక్కి మళ్ళారు. మిగిలిన పార్శీలు నిరాశపడ్డారు. 'ఇక్కడే కాసేపు కూర్చొంటాము అని చతికలపడ్డారు. బాబా మనసు మార్చుకొని పిలుస్తారేమో. ఆయనే ఒకవేళ కొండ దిగి వస్తారేమో అని ఎదురు చూడసాగారు.

ఛాన్జీ చుట్టూ చేరారు. బాబా గురించి గుచ్చి గుచ్చి ప్రశ్నించారు. అతను ఎంతో ఓపికగా వీళ్ళ సందేహాలు తీర్చాడు. బాబా కథలు చెప్పాడు.

సాయంత్రం నాలుగు అయింది. ఇహ ఎదురుచూడటం కష్టం. మేము వెనక్కి వెళ్ళాలి అని చెప్పి వీరందరూ నగర్ దారిపట్టారు.

ఇహ జంట విషయానికి వస్తే, దర్శనం కష్టం అని తెలిశాక, ధుని దగ్గరకి వెళ్ళారు. అక్కడే కూర్చొన్నారు. ఖాళీగా ఎందుకు వుండాలనిపించిందో, ఏమో, ధ్యానంలో కూర్చొన్నారు. రాత్రి తొమ్మిది అయినా బాబా పిలుపు రాలేదు. అంతా దైవేచ్ఛ అని నిట్టూర్పు విడిచారు. గృహోన్ముఖులయ్యారు.

ఆ సాయంత్రం ఐదు గంటలప్పుడు వో సన్యాసి మెహెరాబాద్‌కి వచ్చాడు.

బాబాను చూడాలనుంది అన్నాడు.

కుదరరు అన్నారు మండలి.

ఎందుకు కుదరదని ఎదురు ప్రశ్న వేశాడు.

బాబా దర్శనం చేయకుండా ఇక్కడి నుంచి కదలనని స్పష్టం చేశాడు.





నూతి దగ్గరకి వెళ్ళి స్నానం చేశాడు. నేను బాబా దర్శనానికి రెడీ అంటూ ధుని దగ్గరి వేపచెట్టు క్రింద కూర్చొన్నాడు. జపం మొదలుపెట్టాడు. ఈ సన్యాసి ప్రవర్తన వింతగా వుంది. మండలివారికి ఇదేమీ కొత్త కాదు. ఇలా ఎవరో వొకరు వస్తూనే వుంటారు. కదలమని భీష్మిస్తారు.

మెహెరాబాద్‌కి ఎవరు వచ్చినా అతిథి సత్కారం చేయాలన్నది బాబా ఆజ్ఞ. ఆ వచ్చిన వారికి భోజనాదికాలు ఏర్పాటుచేయమని బాబావారు ఎప్పుడో చెప్పారు. మండలివారు బాబా ఆదేశాన్ని తూ.చ. తప్పకుండా పాటిస్తున్నారు. అందుకనే సన్యాసి గారికి కూడా భోజనం వడ్డించారు. రండి స్వామి! భోజనం చేయండి, అని పిలిచారు. ఆ మహాశయుడు నేను భోజనం చేయనన్నాడు. గురుదర్శనం చేసే వరకూ పచ్చి మంచి నీళ్ళు కూడా ముట్టనన్నాడు.

అంత మంకు పట్టు పట్టకండి స్వామి అని మండలివారు అన్నారు. ప్రభువు దర్శనం ఎంత ముఖ్యమో, ప్రభువాజ్ఞని శిరసావహించడం కూడా అంతగానూ ముఖ్యం. కాబట్టి బాబావారి ఆజ్ఞని ధిక్కరించకూడదని ఎంతగానో నచ్చచెప్పారు.

సన్యాసి వినిపించుకోలేదు. భోజనం చేయకపోతే పోనీండి. బయట చెట్టు క్రిందవద్దు. లోపల పడుకోండి అన్నారు. నేను రాను అన్నాడతగాడు. ఏం చేయలేక మండలివారు అతన్ని బలవంతం చేయలేదు. ప్రొద్దుట లేచి చూసేసరికి, సన్యాసి చెట్టుక్రింద కనబడలేదు.

మండలి హాలు వరండాపై నిద్రపోతూ కన్పించాడు మండలివారతన్ని లేపారు. నిద్రలేస్తూనే ఆనందంగా కన్పించాడు. ఏమయిందని అడిగారు. 'ప్రభువు నా గోడు విన్నాడు. నా కోరిక తీర్చాడు. రాత్రి దర్శనం ఇచ్చాడు', అన్నాడు.

బహుశా కలలో బాబా కనిపించారేమో ననుకొన్న మండలివారు, నువ్వు చాలా అదృష్టవంతుడివయ్యా అన్నారు. ప్రేమికులకి కలలో బాబా దర్శనమిస్తూంటారు. ఆ వరం మీకూ ప్రసాదించారు, అన్నారు.ఏమిటి మీరు అంటున్నది? అరచినంత పని చేశాడు సన్యాసి. బాబా కలలో కనిపించారని నేనెక్కడ అన్నాను. మీకేమయినా మతిపోయిందా? బాబా స్వయంగా ఇక్కడికి వచ్చారు. నేను తనివితీరా వారి దివ్యస్వరూపాన్ని చూశాను అన్నాడు. మండలివారికి సన్యాసి మాటలు నమ్మబుట్టలేదు. బాబావారేమిటి కొండదిగి ఇక్కడికి రావటమేమిటి? సన్యాసికి దర్శనమిచ్చి వెనక్కి వెళ్ళటమేమిటి, ఇదంతా ఓ కథలా వుంది అనుకొన్నారు. నిద్రకి వెళ్ళాక బాబా లేవరు. గొయ్యి గది దాటి రారు. ఇహ కొండ దిగి వచ్చే ప్రసక్తి లేదు అన్నది వాళ్ళ నమ్మకం.

**– సశేషం**

# శ్రీస్వామి సత్య ప్రకాశ్‌జీ మెహెరానంద్

*-క్రొవ్విడి లింగరాజు, మాజీ అసెంబ్లీ సభ్యులు,*

స్వామీజీగా బాబా ప్రేమికులందరికీ సుపరిచితులు.

స్వామీ సత్య ప్రకాశ్ ఉదాసీన్‌గా ఆయన ఇంగ్లీషులో **దివ్య వాణి** ఆంగ్ల మాస పత్రికను ఎంతో ఆసక్తికరంగా కొన్ని దశాబ్దాలపాటు నిర్వహించారు.

స్వయంగా మెహెర్‌బాబా అభినందనలు అందుకున్న అంతర్జాతీయ మాస పత్రికగా దివ్యవాణి ప్రతీతి. ఈ పత్రిక నిర్వహణలో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అసమాన ప్రతిభను ఆయన ప్రదర్శించారు.

ఐతే, స్వామీజీ **77** వ జన్మ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక సావనీర్ నొకదాన్ని ప్రచురించారు. ఆ సావనీర్‌లో ఆయన చిరకాల మిత్రులు మాజీ అసెంబ్లీ సభ్యులు, క్రొవ్విడి లింగరాజు రాసిన ప్రత్యేక వాసంతో పాటు పలువురు స్నేహితులు పంపిన అభినందనలు ఈ సావనీర్‌లో వున్నాయి.

కాగా , ఈ సావనీర్‌ను బాబా ప్రేమికులు శ్రీ తాడిమేటి అక్బర్ కృష్ణ ఇటీవల మాకు పంపారు. ఇదొక అరుదైన సంచిక. ఇందులో కాగితాలు ముట్టుకుంటే చిరిగిపోయేలా వున్నాయి. రాబోయే తరాలవారికి గుర్తుగా ఈ సావనీర్‌లోని శ్రీ క్రొవ్విడి వారి వ్యాసాన్ని ఉన్నది ఉన్నట్లుగా ప్రచురిస్తున్నాం. ఈ వ్యాసం చదివితే స్వామీజీ గురించి రేఖామాత్రంగా అవగాహన కల్గుతుందని, శ్రీ క్రొవ్విడి వారి వ్యాసాన్ని భద్రపరిచినవారమౌతామని, మా అభిభావన.

*దయచేసి పరిశీలించగలరు. - ఎడిటర్.*

**శ్రీ స్వామీ సత్యప్రకాశ్ మెహెరానంద్,**

పూజ్యులు శ్రీ స్వామీ సత్యప్రకాశ్ మెహెరానంద్‌జీ గారి 77వ జన్మదినోత్సవ సందర్భంగా సావనీర్" నొకదాన్ని ప్రత్యేక సంచికగా వెలువరించుచున్నందుకు చాలా సంతోషిస్తున్నాను. ఆయనతో దాదాపు అర్ధ శతాబ్దంపాటు సన్నిహిత స్నేహ భాగ్యం గల నేను ఈ సందర్భంగా ఆయనకు నా అభివందనాలు అందచేస్తునాను.

మెహెరానంద్‌జీ (పూర్వాశ్రమంలో బాలాంత్రపు సత్యనారాయణరావు) పండితులు, కవులు అయిన బాలాంత్రపు కుటుంబంలో జన్మించారు. వారితండ్రులు అందరూ బహు మేధావులు, సాహితీవేత్తలు, పినతండ్రి బాలాంత్రపు వెంకటరావు గారు లలిత కవిత్వ





ధురీనులు- చమత్కార సంభాషణలో ఆయనతో ఎన్నోహించవు కూర్చుంటే అన్ని గంటలూ విజ్ఞాన సంపత్తిని వెదజల్లేవారు సత్యనారాయణరావుగారి చిన్నవయస్సులోనే తల్లి మరణించినందున ఆయన, ఆయన సోదరుడు బాలాంత్రపు వెంకటకృష్ణారావుగారు తమ పినతండ్రి వెంకటరావుగారి ఆశ్రయంలో, నిడదవోలులో పెరుగుతూ, రాజమండ్రిలో చదువుకుంటూ ఉండేవారు. అప్పటినుండి వారితో నాకు పరిచయం. ముఖ్యంగా కృష్ణారావుగారితో బాగా పరిచయం.

శ్రీ సత్యనారాయణ గారి బడిచదువు అంత చురుకుగా సాగినట్లు లేదు. కాని వ్యాపారధోరణి, రాజకీయ వాసన, సహజం కావడంచేత ఆయన కాకినాడలో వారి కుటుంబ సంస్థయైన "ఆంధ్ర ప్రచారిణి" సంస్థకు కార్యనిర్వహణ యజమానియైనాడు, అనేక రాజకీయ విజ్ఞాన గ్రందాలను, సాహిత్య రచనలను, పాఠ్యపుస్తకాలను ప్రచురించి కాలక్షేపం చేస్తూ ఉండేవాడు.శ్రీ సాంబమూర్తి, పళ్లంరాజు, అక్కరాజు మొదలైన పెద్దలతోనూ, రాజకీయ జీవితానికి అంకితమైన వేదాంతవారి కుటుంబానికి హితుడుగానూ, సన్నిహితుడుగానూకూడా ఉంటూఉండేవాడు. సహజంగా ఆయన తనంతగా యధాశక్తి సహాయపడుతూ సేవచేస్తూ ఉండేవాడు. గుంభనగా జీవితం సాగిస్తూ ఉండేవాడు.

1930లో కాకినాడలో ఉప్పు సత్యాగ్రహంలో జిల్లాలోని ప్రముఖులంతా జైళ్లకు పోయిన తర్వాత, కాంగ్రెస్ సంస్థ ప్రభుత్వ ఆగ్రహానికి గురయైన కాలంలో జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహకులుగా పనిచేసి, జిల్లా అంతా సంచారంచేస్తూ ఉద్యమం చల్లారిపోకుండా ఏదో విధమైన కార్యక్రమాలను సాగించిన వారిలో చెప్పుకోదగిన వ్యక్తులు శ్రీ పల్లంరాజు, పెద్దాడ కామేశ్వరమ్మ, బాలాంత్రపు సత్యనారాయణరావు, డా॥ చెలికాని రామారావుగార్లు. పెద్దాపురంలో జరిగిన పోలీసుదాడిలో చాలామందితో పాటు ఆయనకు దేహశుద్ధికూడా అయింది.

1933 నుంచి రాజకీయంగా మేము బాగా సన్నిహితులమైనాము. సామ్యవాద ప్రచారంలోనూ, యవజన ఉద్యమాల్లోనూ, ఎక్కువ ఉత్సాహంతో పాల్గొనేవాడు బాలాంత్రం కార్యపథకాలను రచించడంలో ఆయన సిద్ధహస్తుడు. వాటిని సాగించడంలో అతి సాహసుడు. ఆంధ్రప్రచారిణి గ్రంధనిలయాన్ని సాగిస్తూ 1934 నుంచి ప్రకాశం పంతులుగారితో సంచారాలుకూడా సాగించి ఆయన మన్ననలను పొందేడు. ఆయనకు సాంబమూర్తి, పళ్ళంరాజులతో సన్నిహితత్వం కొందరి ఈర్ష్యకుకూడా గురైంది. 1937 ఎన్నికలనాటినుంచి, రాజకీయరంగంలో మా అందరితోనూ, ఆయన కలసి పనిచేస్తూనే ఉండేవాడు. ఒక్కొక్కప్పుడు పలుకు కొంచెం కటువైనా, నిర్మొహమాటంగా తన అభిప్రాయాన్ని చెప్పే లక్షణం ఆయన ప్రత్యేకత. ఆనాటి కథలన్నీ గ్రంథస్థం చేయదం

ఈ సందర్భంగా సాధ్యంకాదు. కాని అప్పటి రాజకీయరంగంలో ఆయన అంతర్యంలో ఉండే, మిత్రుల అభివృద్ధి, క్షేమాలకోసం కృషిచేశాడు.

కుటుంబంలో ఉన్న కవితాధారణ ఈయనకూ అబ్బింది. పైగా బ్రహ్మచారి. క్రమశిక్షణతో కూడిన నిత్యజీవిత విధానం. కొంత ఆధ్యాత్మికచింత, ఉత్సాహంతో పాటు పెద్దలకు సేవచేసే సేవాలక్షణం. ఆయన జీవితాన్ని రూపొందించాయి.

1940 సంవత్సరం వ్యక్తి సత్యాగ్రహోద్యములలో ఆయన పాల్గొని 12 మాసాలు 'సి' క్లాసు కఠినశిక్ష ఆలిపురం జైలులో అనుభవించారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో విప్లవ కార్యక్రమాలను నిర్వహించారు. సాంబమూర్తిగారి హయాంలో ఎన్నో సాహసకార్యాలకు తలపడ్డారు. మందుగుండు సామానుతో దొరికి పోవలసిన వ్యక్తి చాకచక్యంతో తప్పించుకుంటూ కాలక్షేపం చేశాడు.

శ్రీ బాలాంత్రం (స్వామీజీ) ప్రకాశం, సాంబమూర్తిగార్ల ఆత్మీయతను పొందగలిగిన వ్యక్తి. 1946లో సాంబమూర్తిగారి శిష్యులనిపించుకున్న ప్రముఖులు ఆయన్ను వెనుపోటు పొడవడం బాలాంత్రానికి బాధాకరమైంది. రాజకీయాలపట్ల కొంత విరక్తికి కూడా కారణమైనది. సాంబమూర్తిగారి శిష్యులన్నవాళ్లంతా ఆయనకు దూరమైన స్థితిలో బాలాంత్రం ఆయనకు బాగా దగ్గరైనాడు. ఆయన 'మఠం' లోనే ఎక్కువ కాలక్షేపం చేశాడు. ఆకాలంలోనే పూజ్య శ్రీ తపస్వీ బాబా మహారాజ్ సాంబమూర్తి గారితో ఉండేవాడు ఆయన వయస్సు 180 సంవత్సరాలనీ, 1857 విప్లవంలో సంస్థావధీశుడుగా పాటియాలాలో ఉండిన తపస్వీజీ హిమాలయాలకు పరారియై, ఒక మహర్షి ఆశీర్వచనంతో తపస్వియై, సిద్ధిపొందేడనీ, కాని కాలంరాక జీవించి ఉన్నాడని చెప్పేవారు.

ఆయన గొప్ప సూక్ష్మవైద్యుడు. మూలికలతో అనివార్యమనుకున్న రోగాలను కుదర్చడం చూచాము. ఢిల్లీ ఇవతల కోసీకలాన్‌లో యమునానది ఒడ్డున ఆయన ఆశ్రమం వున్నది. ఆయన దేహాన్ని విసర్జించి (12.10.55) 25 సంవత్సరమైంది. శ్రీ తవస్వూ బాబా సాంబమూర్తిగారికి సన్యాసమిప్పించదానికి సిద్ధమైనాడు. కాని కొన్ని అనివార్యమైన కారణాలచే అది జరుగలేదు. అనుకోకుండా ఆసన్యాసం బాలాంత్రంమీద పడింది. స్నేహితులైనవారికి తెలియకుండానే శ్రీ బాలాంత్రం 'స్వామీ సత్యప్రకాశ్‌జీ ఉదాసీన్'గా మారిపోయాడు (25.8.1951) కొంతకాలం ఎవరికీ అగబడకుండా ఆయన హిమాలయప్రాంతంలో తపస్సులో ఉన్నాడు. 1952 సంవత్సరంలో స్వామీజీ తెలుగుప్రాంతానికి తిరిగి వచ్చాడు. మెహెర్‌బాబాకు ఆంధ్రదేశంలోని శిష్యులలో అగ్రగణ్యులైనవారిలో నొకరైన స్వర్గీయ తాడిమేటి కుటుంబశాస్త్రి హిమాలయ ప్రాంతానికి పోవడానికి సంసిద్ధుడైన స్వామీజీని గోదావరి రైలుస్టేషనులో కలుసుకుని





స్వామీ ప్రయాణం కాశీకి మార్చుకోండి– ఇది బాబావారి ఆజ్ఞ అని చెప్పేరు. ఎట్టి ఏర్పాటు లేకపోయినా బాబా ఆదేశానుసారం స్వామీజీ కాశీ చేరేసరికి ఎవ్వరో ఒకవ్యక్తి ఎదురొచ్చి హనుమాన్ ఘాటులోని తమ ఇంటికి తీసుకుపోయారు. అక్కడ వారికి ఆతిథ్యం ఇచ్చి అన్ని వసతులు కలిపించారు. రోజూ గంగాస్నానం చేసుకుంటూ తపస్సు చేసుకోవటమే ఆయన సాధన. పిమ్మట కొంతకాలానికి బాబా ఆజ్ఞ ప్రకారం అవతార్ మెహెర్‌బాబా ప్రేమతత్వాన్ని ప్రభోధం చేయడానికి తెలుగు దేశంలో ప్రవేశించారు. నిడదవోలులోను, కాకినాడలోను, విజయవాడలోను, హైదరాబాద్‌లోను బాబా స్థావరాలను నెలకొల్పి, బాబా ప్రేమతత్వాన్ని ప్రభోధం చేశారు. 'దివ్యవాణి' పత్రికను ప్రారంభించి, చాలామందిని బాబా భక్తులుగా మార్చకలిగేరు. హైదరాబాద్‌లో ఎన్నో సంకీర్తనలు, భజనలు, ప్రభోధోపన్యాసాలు ఏర్పాటు చేశారు. ఆకార్యక్రమాలన్నీ ఈనాడు వివరించడం కష్టం. కాని ఆయన స్నేహంలో, బాబా రచనలు చదవడం చేతేనే అస్మదాదులు భక్తులైనారని చెప్పవచ్చును. బాబా అనుగ్రహం, స్వామీజీకి లభించినదనడాని కొక్క విషయం మాత్రం మనవిచేస్తాను. స్వామీజీకి ఇంగ్లీషు భాషా ప్రవేశమెంత పరిమితమో నాకు తెలుసును. 'దివ్యవాణి'లో ఆయన వ్రాస్తుండే సంపాదకీయాలు చదివి వాటి పటిష్టతకు నేనే ఆశ్చర్యపడేవాడిని. అప్పుడప్పుడు వాటిని వ్రాతప్రతిలో సరిచూడమని నాకిచ్చేవారు. ఆయన చేతివ్రాత చదవడం బాగా అలవాటైనవారికే కష్టంగా ఉండేది. అందుచేతనే ఆయన ఆంగ్లంలో వ్రాసే ఉత్తరాలను ఒంటివేలుతో టైపుచేసేవారు. కాని 'దివ్యవాణి' వ్యాసాలు, బాబా అనుగ్రహంతో ఆయన మాటగా ప్రవహించడంచేత సరిచూడవలసిన అవసరముండేది కాదు. అందువల్ల 'దివ్యవాణి' మనదేశంలో ఎంత సంకుచిత ప్రచారంలో ఉన్నా, పాశ్చాత్యదేశాలలో ఎందరో బాబా భక్తుల నాకర్షించినది. స్వామీజీ రాజకీయంలో ఉన్నప్పుడు ఎంత చొరవగా కార్యక్రమాలను, ప్రచారసాధనాలను స్థాపించేవాడో అంతే చురుకుగా బాబా ప్రచారసాధనాలను రూపొందించాడు. ఆయన బాబా జీవితాన్ని గురించి వ్రాసిన పద్యకావ్యంలో ధారాసుద్ధి, మాధుర్యం, భక్తితత్పరత గోచరమవుతాయి. అదికూడా బాబా అనుగ్రహమే అని చెప్పాలి.ఆదిలో తపస్వీ బాబా ఇచ్చిన సన్యాసంలో కాషాయి వస్త్రదారణ దీక్షను వహించి స్వామీజీ, బాబా యిచ్చిన స్ఫురణవల్లనే స్వేతవస్త్రములను ధరించి స్వామీ సత్య ప్రకాశ్ మెహెరానంద్ అయినారు. రాజకీయ సేవా ఫలితంగా లభించిన ధనాన్ని యావత్తూ బాబా ట్రస్టు కర్పించి, బాబా ప్రేమతత్వాన్ని లోకానికి చాటుతూ, సేవా పరాయణుడుగానే కాలక్షేపం చేస్తున్న మెహెరానంద్‌స్వామీ ధన్యుడు. ఆయన చిరకాలం జీవించి బాబా సందేశాన్ని లోకాని కనుగ్రహించుగాక! పూర్వాశ్రమంలోనూ, ఈ ఆశ్రమంలోనూ నన్నెంతో ప్రేమతో ఆదరించిన స్వామీజీ కివే నా సాష్టాంగ సమస్కారాలు.

స్పందన

# న మే భక్తః ప్రణశ్యతి



........బాబా ప్రేమికులు, శ్రీ రామకృష్ణ మెహెర్, రాజమండ్రి, **"న మే భక్తః ప్రణశ్యతి"** అనే అమూల్యమైన పుస్తకాన్ని కానుకగా నాకు ఇచ్చారు. నేను చెన్నైకి వెళ్తూ సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో నా భార్య ఒక్కొక్క కథను చదివి వినిపిస్తుంటే అమితానందం కల్గింది. మా మ్యారేజ్ డే సందర్భంగా కొవ్వూరు మెహెరస్థాన్ కెళ్ళి, తిరుగు ప్రయాణంలో రాజమండ్రి కెళ్ళినప్పుడు శ్రీ రామకృష్ణ నాకీ పుస్తకం బహుమానంగా ఇచ్చారు. ఇది బాబావారిచ్చిన అమూల్యమైన బహుమతిగా మేం స్వీకరించాం. అందులో "మెహెర్ మాయ – కథ ఎంతో ఆశ్చర్యం కలిగించింది. ఈ పుస్తకాన్ని మాకు సరైన సమయాన బహుకరించిన రామకృష్ణ మెహెర్‌కి కృతజ్ఞతలు **– శ్రీని బాబు, చెన్నై.**

## న మే భక్తః ప్రణశ్యతి

నేను **'న మే భక్తః ప్రణశ్యతి"** పుస్తకమును చదివాను. ఈ సంపుటి ద్వారా బాబా ప్రేమికుల యొక్క జీవిత చరిత్రలను చదివే అవకాశం మాకు కల్గినందులకు మా హృదయపూర్వక అభినందనలు.

మీరు ఈ పుస్తకములో 50 మంది బాబా ప్రేమికులు బాబాతో గడిపిన వారి అనుభవాలు, జ్ఞాపకాలు మమ్మల్ని ఎంతో ఉత్తేజపరిచినాయి. బాబా వారిపై చూపిన ప్రేమ, అనురాగాలు మా కళ్ళకు అద్దినట్లుగా మీరు ఈ పుస్తకంలో వ్రాయటం మాకు చదివే అవకాశం కల్గించడం, మా యొక్క అదృష్టంగా భావిస్తున్నాము.

**– బి.బాలాజిసింగ్, సెక్రెటరీ, మంచిర్యాల.**

**'న మే భక్తః ప్రణశ్యతి" – ప్రాప్తి స్థానం–**

**శ్రీమతి యం. శారద,**

**మెహెర్‌బాబా మాస పత్రిక,**

**గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32,**

**జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్–500 087,**

**ఫోన్: 99595-53218.**





# ఆ భగవంతుడిని నేనే

డా॥ జాకీర్ హుస్సేన్ గారు భారత రాష్ట్రపతిగా (1968) వున్నారు.

ఆయన ఇస్లామిక్ కల్చరల్ యూనివర్సిటీని (Islamic Cultural University) స్థాపించారు.

ఆ సందర్భంగా మెహెర్‌బాబా ద్వారా ఒక సందేశం ఇప్పించాలని కోరారు.

ఐతే, మెహెర్‌బాబా ఏకాంతవాసంలో వున్నారు. ఎవ్వరూ బాబాతో సంభాషించడంగాని, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపటానికి వీలు లేని సమయమది. అయినా కూడా, జస్టిస్ హిదయతుల్లా, శ్రీ అమర్‌సింగ్ సైగల్ , విద్యాచరణ్ శుక్లా తదితరులు బాబా కార్యదర్శి మరియు శిష్యుడైన శ్రీ ఆదీ. కె. ఇరానితో ఈ విషయాన్ని ప్రస్తావించారు. బాబా ఏకాంతవాసంలో వున్నారు కాబట్టి ఈ సమయములో బాబా సందేశం పొందడం కష్టమని ఆదీ లేఖ రాశారు.

బాబా ప్రేమికులు శ్రీ ఎ.సి.యస్.చారి, శ్రీ బల్లబ్, డా॥ హీరాలాల్ చోప్రా, విజిటింగ్ ప్రొఫెసర్, ఇరాన్ యునివర్సిటీ శ్రీ కోమలా విలాస్ న్యాయవాది, సుప్రీం కోర్టు తదితరులు తిరిగి మరో ప్రయత్నంగా మెహెర్‌బాబా సందేశం కోరుతూ మరో ప్రయత్నంగా సో. ఏరుచ్‌ని కోరగా, ఇదిగో ....బాబా తన సందేశములో ఇలా అన్నారు....

The Universe is my Ashram.
All the worlds are mine.
I am the Lord of Universe.
I have not come to establish "Community".
La Illahaill allhu .... **THERE IS NOTHING EXEPT GOD, IAM THAT**

"ఈ ప్రపంచము నా ఆశ్రమము.

అన్ని లోకాలు నావే! నేను ఈ ప్రపంచానికి ప్రభువును. నేను ఒక సమాజాన్ని" స్థాపించటానికి రాలేదు.

"లా ఇలాహి ఇల్లల్లా **(భగవంతుడు తప్ప మరేమీ లేదు. ఆ భగవంతుడను నేనే)**

ఈ సందేశాన్ని డా॥ జాకీర్ హుస్సేన్ గారికి పంపడం జరిగింది.

**(భిలాస్‌పూర్ రామారావు ఇంగ్లీషులో పంపగా.. శ్రీ బి. క్రిష్ణయ్య, స్వేఛ్ఛానువానువాదం చేశారు.)**

# మెహెరస్థాన్

మెహెరస్థాన్ ధర్మశాల 5వ వార్షికోత్సవం ఆగస్టు ఒకటవ తేదీన అత్యంత వైభవంగా జరిగింది. ఉ॥ 7.30 పట్టణ పురవీధుల గుండా నగర సంకీర్తన బాబా నామజపంతో జరిగింది. శ్రీమతి రాజశ్రీ మెహెర్‌నాథ్ సప్తవర్ణ పతాకావిష్కరణ చేశారు. అనంతరం బాబా వారిచ్చిన ప్రార్థనలు తెలుగు, ఇంగ్లీషు మరాఠీ భాషల్లో చేశారు. ఈ దఫా కొవ్వూరుకు మహారాష్ట్ర సెంటర్‌ల నుండి సుమారు 150 మంది బాబా ప్రేమికులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. పండుగమ్మ రమణ, హైదరాబాద్ ప్రతాప్ ఆహిర్, మాణిక్ ఉబాలే బృందం భజన గీతాలు ఆలాపించారు. శ్రీ మెహెర్‌నాథ్. శ్రీ జిల్‌పిల్‌వార్ మాధవరావు, శ్రీ కోడూరి ప్రసాద్, శ్రీ అన్నాఖండాలే, తదితరులు అవతారుని సందేశాలపై ప్రసంగించారు.









1954లో బాబా ఆంధ్రా పర్యటనలో బాబావార్ని దర్శించుకుని, బాబా ఆలింగన భాగ్యం పొందిన - రాజమండ్రి గురుకులం హెడ్ మాస్టర్ శ్రీ తమ్మిరాజుకు ఉచిత రీతిన సన్మానించారు.

అలాగే, శ్రీమతి సి. కమలమ్మ, చల్లపల్లి అహ్మద్‌నగర్‌లోని బాబా ట్రస్టు వారికి విరాళంగా లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు శ్రీ పేర్రాజు, తనకు లభించే పెన్షన్‌లోనుండి రూ.11 వేలు ట్రస్టుకు అందజేస్తున్నట్లు ప్రకటించారు. విచ్చేసిన బాబా ప్రేమికులందరికీ శ్రీమతి శారద హైదరాబాద్ మెమెంటోలు బహుకరించారు. కార్యక్రమ నిర్వహణ శ్రీ బి.రామక్రిష్ణయ్య చేపట్టగా, శ్రీ వై.ఎస్.రావు కార్యదర్శి నివేదిక సమర్పించారు.





మా మాటలు

# తెట్టెకుంట

ఈ మౌన వార్షికోత్సవంలో అపర మెహెరాబాద్ అయిన అవతార్ మెహెర్‌బాబా చారిటేబుల్ ట్రస్ట్, తెట్టెకుంటలో దాదాపు వివిధ సెంటర్ల నుండి వచ్చిన 120 బాబా ప్రేమికులు మౌనమును నిర్విఘ్నంగా పాటించారు. మౌనమునకు ముందుగా భజనలు, శ్రావ్యముగా ప్రేమికులు చేశారు. మౌన విరమణ తర్వాత కూడా భజనలు చేశారు. ఇచ్చటి ప్రాకృతిక సౌందర్యము నయనానందకరముగా ఉన్నదని పలువురు ప్రశంశించారు. ఇకపై ప్రతి ఏటా మౌన దినోత్సవమునకు ఇచ్చటికే వస్తామని తెలిపారు.

***– దుగ్యాల ప్రభాకర్, తెట్టెకుంట.***

# చాలీసా అనువాదం

.......మెహెర్ చాలీసా "అనువాదము" శ్రీ నూతి కట్టు కోటయ్య గారు తెనిగించి అవతార్ మెహెర్‌లో ప్రచురించినారు. తరువాత అదే తెలుగు అనువాదమును ప్రత్యేక పుస్తకముగా సెప్టెంబరు 1980లో ప్రథమ ముద్రణగా ప్రచురించారు. ఆ పుస్తకంలో చాలీసాతో పాటు స్తోత్రములు, అష్టకం, హారతి, కీర్తన, శతకం, ప్రార్థనలు చేర్చబడ్డాయి. ఈ పుస్తకానికి "పీఠిక" డా॥ టి.ధనపతిరావు నాయుడు గారు వ్రాశారు (25.9.80). ఆనాడు "అవతార్ మెహెర్ ఎడిటర్‌గా శ్రీ నూతికట్టు కోటయ్య వున్నారు.

***-యుద్దనపూడి కేశవరావు***

# కామారెడ్డి

కామారెడ్డిలో శ్రీ కొమిరిశెట్టి గంగాధర్ రాం మందిర్ రోడ్‌లో వారి ఇంటిలో తేది 25.7.2010 ఆదివారము రోజున ఉదయం 5 గంటలకు ధుని మరియు పతకావిష్కరణ జరిగినది మరియు ఉ॥ 5.30 ని॥ల నుండి మధ్యాహ్నం 12.30 వరకు "అఖండ ఏకనామము" వివిధ బాబా సెంటర్ల ప్రేమికులతో దిగ్విజయముగా జరిగినది. దీనికి హైదరాబాద్ నుండి శ్రీ కె.వి.రమణా బృందము మరియు కన్‌కల్, రామాయంపేట, గర్గుల్, సిరిసిల్లా సెంటర్ల ప్రేమికకులు అధిక సంఖ్యలో హాజరైనారు.

***– కొమిరి శెట్టి గంగాధర్, కామారెడ్డి***

# వివాహం

శ్రీమతి మాదా రమణమ్మ, శ్రీ గాండ్ల మాదా వీరా రెడ్డి గార్ల ద్వితీయ పుత్రిక చి॥ల॥సౌ॥ శైలజ వివాహము చి॥ సునీల్ కుమార్‌తో, శ్రీశైల జగద్గురు మఠం, కె.జి.రెడ్, ఆత్మకూర్ లో 28.08.2010, శనివారం ఉ॥ 11.16 ని॥లకుజరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# యెల్లంకి వారింట వివాహం

శ్రీమతి యెల్లంకి సత్తమ్మ, శ్రీ యెల్లంకి రాజేశం గారి మనుమరాలు చి॥ల॥సౌ॥ లావణ్య వివాహము చి॥ రాకేష్ తో, రేణకాదేవి కళ్యాణ మండపం, కామారెడ్డిలో 16..08.2010, సోమవారం ఉ॥ 11.59 ని॥లకుజరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు

# నిర్యాణం

05.06.2010 శనివారం మా సెంటర్ అధ్యక్షులు శ్రీ వి.వి.ఎస్.ఎల్. నారాయణరావు గారు బాబాలో ఐక్యమైన సందర్భంగా వారి కుమారులు శాయి వెంకట కృష్ణారావు గారు ఉదయం 10 గంటల నుండి ప్రత్యేక కార్యక్రమము నిర్వహించిరి.

## చల్లపల్లి సెంటరు నూతన కార్యవర్గము

అవతార్ మెహెర్‌బాబా చల్లపల్లి సెంటరు నూతన కార్యవర్గము 18.07.2010న ఎన్నుకున్నారు. ఆ వివరములు

| | |
|---|---|
| అధ్యక్షులు | - శ్రీ చుండూరి నాగేశ్వరావు, |
| ఉపాధ్యక్షులు | - శ్రీ విన్నకోట సూర్యప్రకాశరావు, శ్రీ వురిమి నాగవెంకట ప్రభాకరరావు, |
| కార్యదర్శి | - శ్రీ మద్దాలి దుర్గాప్రసాద్, |
| సహాయ కార్యదర్శి | - శ్రీ నాగవెంకట ఆంజనేయ రమేష్ కుమార్, |
| కోశాధికారి | - శ్రీ చక్కా నాగ వెంకట సీతారామ్య, |
| కార్యవర్గ సభ్యులు | - శ్రీ కోగంటి లక్ష్మణరావు, శ్రీమతి బి.హెచ్.బాలసీతాదేవి, శ్రీ కాకరపర్తి సురేష్, శ్రీ నంబూరి వెంకట చలపతి రావు, శ్రీ వురిమి శాయి వెంకట కృష్ణారావు, శ్రీ బళ్ళా సుబ్రహ్మణ్యం, శ్రీమతి సి.హెచ్.పద్మావతి, శ్రీమతి పిట్టల జ్ఞాన ప్రసూనాంబ, శ్రీ జల్గారి సురేష్, శ్రీ చుండూరి మెహెర్ వెంకట సత్యరామకృష్ణ ప్రసాద్, శ్రీ పత్రి వెంకట రమణారావు. |

# నిర్యాణం

బాబా ప్రేమికులు శ్రీ పి.కృష్ణారావు (53) హనుమకొండ, తీవ్ర గుండెపోటుతో ఆగస్టు 3 తెల్లవారుఝామున కన్నుమూశారు. బాబా ప్రేమ, సేవలో సంపూర్ణంగా తరించిన ధన్యజీవి శ్రీ కృష్ణారావు అని శ్రీ అజయ్‌బాబు, హైదరాబాద్ తెలిపారు.





# ఉయ్యూరు

25.07.2010 గురుపూర్ణిమ రోజున అవతార్ మెహెర్‌బాబా ఉయ్యూరు సెంటర్ వార్షికోత్సం ఘనంగా జరుపుకున్నాం. విజయవాడ, మచిలీపట్నం, చల్లపల్లి తదితర సెంటర్లవారు పాల్గొన్నారు. విజయవాడ నుండి శ్రీ బి.హెచ్. కేశవరావు శ్రీ సీతారామస్వామి, శ్రీమతి తాడేపల్లి శ్యామల, శ్రీ బాపిరాజు (ఏలూరు) శ్రీరంగ రామానుజం (ఉయ్యూరు) శ్రీ పి.వి.రమణరావు , శ్రీ ఎ.ఎస్.ఎస్.వి.ప్రసాద్ (చల్లపల్లి) బాబా సందేశములపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి కె.మాధురి నృత్య ప్రదర్శన అందరిని ఆకొట్టుకొన్నది. ***- శ్రీ యం.దుర్గాప్రసాద్.***

# వివరణ

శ్రీ చంద్రశేఖర్, హైదరాబాద్ నేతృత్వంలో మెహెరాబాద్‌లో కొంతమంది బాబా ప్రేమికులు తమ కాటేజీల నిర్మాణం కోసం సుమారు రెండెకరాల పైబడిన స్థలాన్ని ఓ దశాబ్దం క్రితం కొనుగోలు చేశారు. అనేక బాలరిష్టాలు దాటి ***చివరాఖరుకు నేడు ఓ కొలిక్కి వచ్చిందని ఆయన అన్నారు. వ్యవసాయ భూములు కావడంతో రిజిస్ట్రేషన్ వీలుబడటంలేదని, ఏదిఏమైనా ఆయా బాబా ప్రేమికులందరికీ వారి వారి స్థలాలు 2010 సెప్టెంబరు 15 కల్లా కేటాయిస్తామని శ్రీ చంద్రశేఖర్ హామీ ఇచ్చారు.***

# గురుపూర్ణిమ

హైదరాబాద్‌లోని కోఠి సెంటర్ 37వ వార్షికోత్సవం, గురిపూర్ణిమ ఉత్సవాన్ని కదు వేడుకగా జూలై 25న జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ నోరి హనుమంతరావు, శ్రీ బి. రామకృష్ణయ్య, శ్రీ తోట నాగేశ్వరావు బాబా వారిచ్చిన సందేశాలపై ప్రసగించారు. పలువురు బాబా ప్రేమికులు భజన గీతాలు అలాపించారు. కుమారి రమ్య, వినతి, సంప్రీతి- **'బాబా నజర్'** లఘునాటికను చక్కగా ప్రదర్శించారు.

అంతక్రితం శ్రీ బాలకృష్ణ మెహెర్, అవతారుని సందేశం **'అహం' (Ego)** అంశంపై కంప్యూటర్ ప్రజెంటేషన్ చేశారు. కంటికి కనబడనంతైనా **అహంభావం** ప్రతి ఒక్కనిలోనూ ఉంటుందని, కోరికలు నిర్మూలించుకోవడం ద్వారా అహంకారం నిర్మూలన సాధ్యమౌతుందని మెహెర్‌బాబా సందేశాలను చక్కగా వివరించారు.

ఒక బండ రాయంత పరిమాణంలో వున్న అహంకారమైనా. అవతారుని నజర్, కరుణ, లభిస్తే క్షణంలో మంచు గడ్డలా కరిగిపోతుందని అన్నారు. ❋

*(గత సంచిక తరువాయి)*

## బాటసారులు

ఖబ్రీస్తాన్ వాలా బాబా వద్ద ఒకవారం రోజులున్నాడు. ఆ రోజులలో బాబా తన శక్తిని చాలావరకు ఇతనిమీద, లఖన్‌షా మీద, మహమ్మద్ మీద, పది రోజుల పాటు ప్రతి రాత్రి వెళ్లి చాచా మీద వినియోగించారు.

లఖన్‌షా సోక్రటీసులను పంపించివేసే సమయమాసన్న మగుసరికి వారికి ప్రతిరోజూ సరిగా భోజనము పెట్టించే ఏర్పాటు గావించిరి. కాని పాపం సోక్రటీసు బాబా యెడల మిక్కిలి భక్తితో ఉండి ఆయనను వదిలి వెళ్ళుటకు ఇష్టపడకుండెను. తనను అక్కడనే ఉంచుకొనమని బాబాను బ్రతిమాలుకొనెను. రానున్న వియోగమునకు అతడెంత ఖేదపడుచుండెనో దీనివలన విశదమయినది. ఎలాగయితేనేమి తన చిన్న గోరీ మందిరానికి తిరిగి పోవలసినదని అతనికి నచ్చచెప్పిరి. వెళ్ళిపోయేటప్పుడు బాబా అతనికి ఒక శాలువ కూడా బహుమతిగా యిచ్చిరి. రోజున రెండు పూటలా అతనికి భోజనము పెట్టించేయేర్పాటు కాకా చేసేను. అందులకు ఒప్పుకున్న అతనికి కావలసిన సొమ్ముకూడా ఈయబడినది.

15వ ఫిబ్రవరి రోజున బాబా జన్మదినోత్సవము చేసినపుడు యిరవై మంది యింటి దగ్గర సమావేశమయినారు. కొద్దిమంది మోతాదయిన మస్తులు, చాలామంది పిచ్చివారు, మరికొంతమంది దిక్కులేని భిక్షకులు- ఈ భిక్షుకులకు రోజూతిండి కూడా సరిగా దొరుకదు. ప్రతిఒక్కరిని బాబా స్నానం చేయించి అన్నం తినిపించేరు. బాబా మట్టుకు ఆయన మండలితో సహ మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉపవాసం ఉన్నారు.

మన మహమ్మదు కూడా అజ్మీరు తీసుకొని రాబడెను. అతడు అక్కడ ఉన్నన్నాళ్ళు ప్రతి నిత్యము బాబా సాంగత్యం అనుభవించేడు. ఎంతో ఓపికతోను వేళతప్పకుండా రోజూ బాబా  అతనిని స్నానం చేయించి భోజనం పెట్టేవారు. ఇంకా ఇతర మస్తులు కూడా కొంతమంది అప్పుడప్పుడు తీసుకొనిరాబడేవారు. కాని వాళ్ళని బాబా స్నానం చేయించి భోజనం పెట్టినా వారు చాచా, లఖన్‌షా, ఖబ్రీస్తాన్‌వాలా కోవకి చెందిన వారు కారు. వారిని గురించి ఎక్కువ అంతగా తెలియదు. ఈ గ్రంథమునకు చిరవ ఉన్న అనుబంధంలో కూడా వారి పేర్లు తప్ప అంతకంటే విశేషము లేమీ వ్రాయబడలేదు.

ఈ ముగ్గురు గొప్ప మస్తులతో తన సాంగత్యం ముగిసేసరికి అజ్మీరులో బాబా యొక్క పని అంతమయినది. ముందుగా మనుష్యులను పంపి నాలుగు పూర్లు తిప్పించి చివరకు దక్షిణంగా భోపాల్‌కు మకాం ఎత్తాలని నిశ్చయించడమయినది. ఫిబ్రవరి ఆఖరికి





ఆ వడ్డీ వ్యాపారస్తుని యిల్లు, పెట్టెలకు మేకులు కొట్టే శబ్దాలతో నిండినది. గోతాలలో డబ్బాలు గిన్నెలువేసి కట్టుటచే గల గల దమదమ శబ్దాలు చెలరేగినవి. సుత్తితో పనిచేయడం కూడా వాళ్ళకి  చేతకాదు. అందరూ మకాం మార్చేముందు రెండు రోజులు ఇల్లు ఎలా వుంటుందో ఊహించండి. అన్ని వస్తువులు చెల్లాచెదురుగా గజిబిజిగా వున్నాయి. ఎక్కడ చూసినా పాత కాగితాలు, తాళ్ళు కనుపిస్తాయి. మామలు దిన దిన కార్యక్రమం అంతా తారుమారయింది.  ఈ సామానులన్ని కట్టలుకట్టి ఎప్పుడు బస్సుమీద పేర్చబడతాయా అని ఎదురు చూస్తున్నారు. అన్ని అయిన తరువాత ఆఖరికి ఒక రోజు ఉదయాన్నే బస్సులో అలవాటు ప్రకారం ఒకరి తరువాత ఒకరు తమ తమ స్తానాల్లో కూర్చున్నారు.

ఇక్కడ తమ అనుభవాలను నెమరు వేసుకుంటూ రాబోయే స్థలంలో ఎలా వుంటుందో అని, అక్కడేమేమి పాఠాలు నేర్చుకుంటామో అని ఎదురుచూస్తు ఎంతదూరం వెళ్ళినా తరగని భారతావని యొక్క ధూళిధూసరిత మార్గముల వెంటకొద్ది వందల మైళ్ళ ప్రయాణానికి సిద్దమైన, ఆ బృందం వారంతా అజ్మీరు వదిలివెళ్ళేరు.

### 2 జబ్బల్ పూరు,
### (మార్చి, ఏప్రిల్ 1939)

బాబా ఫిబ్రవరి (1939)లో అజ్మీరు వదలి తన బృందముతో భోపాల్ వెళ్ళి అక్కడ కొద్దిరోజులు మాత్రం వుండి అక్కడ వున్న మస్తులు ఎవరూ అంత ముఖ్యమైనవారు కాకపోయే సరికి భోపాల్ నుంచి అందరితోనూ జబ్బల్‌పూరుకు బయలుదేరి వెళ్ళేరు. ఈ పర్యటనలో 1938 డిసెంబరులో బయలుదేరి ఎగువకు వెళ్ళేటప్పుడు జనవరి 1939లో ఒకమారు బాబా జబ్బల్‌పూరు చూచారు. మరల రెండవ పర్యాయం దిగువ ప్రయాణంలో మార్చిలో వచ్చినపుడు అక్కడ మస్తు ఆశ్రమం స్థాపించేరు. మార్చి మధ్యలో ప్రారంభం అయి మే మొదటి వారందాకా అది నడచింది. మార్చి ఏప్రిల్ మాసాలలో మాత్రం అక్కడ ఎక్కువ రద్దీగా పని జరిగింది.

అజ్మీరు ఆశ్రమం వలెనే, నాస్వంత కళ్లతో చూడలేదు గనుక ఇతరులు చెప్పిన దానిమీద ఆధారపడి ఈ ఆశ్రమాన్ని వర్ణించ వలసి వస్తోంది. కొన్ని ముఖ్య విషయాలుకూడా అప్పుడప్పుడు జ్ఞాపకానికిరావు.. తమాషాగా మనస్సులో చిన్న సంగతులు కొన్నిమాత్రం యావజ్జీవం  మరచిపోకుండా వుంటాము. ఎలాగయితేనేం అందరికి బాగా జ్ఞాపకం ఉన్నది ఏమిటంటే జబ్బల్‌పూరులో మస్తు ఆశ్రమం ఒక మంచి బంగళాలో  నెలకొల్పబడినదనీ అది ఒక చక్కని తోటలో ఉందనీను.

**సశేషం**

# జీవిత సభ్యత్వం

## 2010 జూలై- ఆగస్టు నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | ఆగస్టు 10 | కె.ఎన్.వెంకటేశ్వరరావు, హైద్రాబాద్ | రు. 1000.00 |
| 2. | ఆగస్టు 10 | పి. విజయ శేఖర రెడ్డి, కండ్లి, ఆదిలాబాద్ | రు. 400.00 |
| 3. | ఆగస్టు 10 | ఆకెళ్ళసత్యనారాయణమూర్తి, బొబ్బిలి, విజయనగరంజిల్లా | రు. 500.00 |
| | | **మొత్తం** | **రు. 1,900.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. ఒక్క పైసా కూడా పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించలేదు.
4. జీవిత సభ్యత్వం చెల్లించిన సభ్యులు తాము ఎప్పుడు పత్రిక వద్దని కోరితే, తక్షణం, వారు చెల్లించిన జీవిత సభ్యత్వం మొత్తం, వడ్డీ లేకుండా అసలు వాపసు ఇవ్వడమవుతుంది.
5. వార్షిక సభ్యత్వం రూ.100/- 5) మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది. 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.
మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు

మా అడ్రస్: **ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,
యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ,
సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**





# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వద్విగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట వున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకములలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య,
జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోన్నతుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
పరమాత్మవు, అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురామజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.